కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : గురువారం, 2 మే 2024

సంపుటి: 14, సంచిక: 27, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

అయోధ్యలో రాష్ట్రపతి పూజలు

శ్రీరాముడికి ప్రత్యేక పూజలు

2

ఈనెల 13న...

వారణాసిలో మోడీ నామినేషన్

చివరి దశలో జూన్ ఒకటవ తేదీన పోలింగ్

02

కెసిఆర్ ప్రచారంపై నిషేధం

బుధవారం రాత్రి 8 గంటల నుండి 48 గంటల పాటు నిషేధం

కేసిఆర్ అనుచిత విమర్శలపై కాంగ్రెస్ ఫిర్యాదు

న్యూఢిల్లీ మే 1 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. కెసిఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధిస్తూ ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 48 గంటల పాటు ఆయన ప్రచారంపై నిషేధం విధించింది. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ విమర్శలపై కొందరు ఈసీని ఆశ్రయించగా ఎన్నికల సంఘం తీవ్ర నిర్ణయం తీసుకుంది. దీంతో అందిన ఫిర్యాదులను పరిశీలించిన ఇసి కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన ప్రచారంపై నిషేధం విధించినట్లు ఈసీ పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలని భావిస్తున్న గులాబీ దళపతి కేసీఆర్ తన విమర్శలకు పదను పెట్టారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 5వ తేదీన సిరిసిల్లలో ప్రచారంలో పాల్గొన్న కేసీఆర్, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఆ పార్టీ నేతల నుద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు కేసీఆర్ ప్రసంగంపై ఈసీకి ఫిర్యాదు చేశారు. ఈ ప్రసంగానికి సంబంధించిన వీడియో, ఆడియో క్లిప్‌లను ఈసీకి అందజేశారు. ఆధారాలన్నింటినీ -మిగతా 2వ పేజీలో

ఆధారాలతో చెబుతున్నా...

ఖాయంగా... రాజ్యాంగం రద్దు

నన్ను అరెస్టు చేసేందుకే మోడీకి దేశ ప్రజలు ప్రధాని పదవి ఇచ్చారా

కెసిఆర్ జైలుకు పంపినా సరెండర్ కాలేదు

రిజర్వేషన్ల రద్దుకు కుట్ర, కుల గణనకు ఒప్పుకొని మోడీ

నా గడ్డమీదకు వచ్చి నన్నే బెదిరిస్తారా

మోదీ, అమిత్‌షా నాపై పగ బట్టారు

జగిత్యాల సభలో మోడీపై రేవంత్ నిప్పులు

జగిత్యాల మే1(నిఘా న్యూస్): దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సాయంత్రం 4 గంటలకు ప్రెస్ విరీట్ పెట్టి చెబుతానని తెలిపారు. దేశంలో బీజేపీ రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కులగణనకు మోదీ ఒప్పుకోలేదని మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. దేశ సంపదను మోదీ, అదానీ, అంబానీలకు దోచి పెడుతున్నారని ఆరోపించారు.జనజాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు కాంగ్రెస్ న్యాయం -మిగతా 2వ పేజీలో

లోక్‌సభ బరిలో 525 పోటీ

సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45

ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ

ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి

హైదరాబాద్ మే 1(నిఘా న్యూస్): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్ని కల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొదలయ్యిందని, ఏర్పా ట్లు పూర్తి కావస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడిం చారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. అభ్యర్థుల సంఖ్య -మిగతా 2వ పేజీలో

తెలంగాణలో... పోలింగ్ సమయం పెంపు

ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్

హైదరాబాద్ మే 1(నిఘా న్యూస్): లోక్‌సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణలో పోలింగ్ సమయాన్ని పెంచుతూ ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో నాలుగో దశలో ఎన్నికలు మే 13న జరుగనున్న విషయం తెలిసిందే. ఆ రోజున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వడగాలులు, ఎండల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు పోలింగ్ సమయాన్ని ఈసీ పెంచింది.

బాబు అన్నంత మాత్రాన...

జగన్ చనిపోడు

బాబు మాటలు ఆయన నేర ప్రవృత్తికి నిదర్శనం

బాబుకు ఓటేస్తే పథకాలకు మంగళం పాడినట్లే

బొబ్బిలిలో బెల్లానకు మద్దతుగా జగన్ రోడ్ షో

విజయనగరం మే 1(నిఘా న్యూస్) కుర్చీలు లాక్కోవడం, వెన్నుపోటు పొడవడం, మోసం చేయడం, మనషుల్ని చంపేయడం.. ఇదే -మిగతా 2వ పేజీలో

కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్ మే 1(నిఘా న్యూస్): లోక్ సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే చాలా మంది కీలక నేతలు ఆపార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. లేటెస్ట్ గా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బుధవారం ఆయన బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్మల్ నుంచి పోటీ చేసిన ఆయన బీజేపీ అభ్యర్థి -మిగతా 2వ పేజీలో

వివేకా హత్యకు 40 కోట్ల డీల్

వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి

హత్య కేసు నిందితుడికి టిక్కెట్ ఎలా ఇస్తారు

పోరుమామిల్ల సభలో వైఎస్ షర్మిల విమర్శలు

కడప మే 1(నిఘా న్యూస్): బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు రూ. 40 కోట్ల డీల్ జరిగిందని వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి అని, ఆ సమయంలో తమకు ఈ విషయం తెలియదని, ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల చెప్పారు. బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్లలో జరిగిన సభలో వైఎస్ షర్మిల మాట్లాడూ వివేకాను అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని అన్ని ఆధారాలు చెబుతున్నాయని, మొబైల్ రికార్డ్స్,గూగుల్ -మిగతా 2వ పేజీలో

స్కూళ్లకు రంగులు వేస్తే ... పిల్లలకు చదువు వస్తుందా

రాష్ట్రాన్ని మాఫియాల రాజ్యంగా మార్చేసిన జగన్

జే బ్రాండ్లు పెట్టి అతలాకుతలం చేసారు

ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌పైనే తొలి సంతకం

చీరాల సభలో చంద్రబాబు వెల్లడి



చీరాల మే1(నిఘా న్యూస్): రాష్ట్రాన్ని మాఫియాల రాజ్యంగా మార్చేశారని వైకాపా ప్రభుత్వంపై తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ఇష్టానుసారం జే బ్రాండ్లు పెట్టి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని, 30వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తంచేశారు. దుర్మార్గ పాలనను తుదముట్టించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రాన్ని జగన్ నియంతలా పాలించాలనుకున్నారు. విధ్వంసం చేయడమే ఆయన స్వభావం. అప్పులు వచ్చే పరిస్థితి లేదు. ఆదాయం -మిగతా 2వ పేజీలో

పేగులు మెడలు వేసుకుంటా

గుడ్లు పీకుతా అన్న.... రేవంత్ పై చర్యలు ఏవి..?

ఇసి నిషేధంపై తీవ్రంగా స్పందించిన కెసిఆర్

మహబూబాబాద్,మే1(నిఘా న్యూస్): అడ్డగోలు మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి విరీద నిషేధం పెట్టలేదు.. కానీ నా విరీద ఈసీ నిషేధం విధించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. 48 గంటలు నా ఎన్నికల ప్రచారంపై నిషేధం విధిస్తే.. దాదాపు 96 గంటల పాటు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేస్తారు అని కేసీఆర్ తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర -మిగతా 2వ పేజీలో

కెసిఆర్ ప్రచారంపై నిషేధం

(మొదటిపేజీ తరువాయి)
పరిశీలించిన ఎన్నికల కమిషన్ కేసీఆర్ ప్రచార కార్యక్రమాలకు బ్యాన్ విధించింది. 48 గంటల పాటు ప్రచారం చేయడానికి వీల్లేదని ఆదేశాలు జారీ చేసింది. బుధవారం రాత్రి 8.00 గంటల నుంచి 48 గంటల పాటు కేసీఆర్ ప్రచార కార్యక్రమాలపై నిషేధం విధించినట్లు ఇసి పేర్కొంది.

లోక్‌సభ బరిలో 525 పోటీ

(మొదటిపేజీ తరువాయి)
దృష్ట్యా ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం కానుందన్నారు. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు. అన్నిచోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నిక విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేశారని దీని ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. 15 వేల మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు.

వివేకా హత్యకు 40 కోట్ల డీల్

(మొదటిపేజీ తరువాయి)
లోకేషన్ లు అన్ని అవినాష్ వైపు చూపించాయని పేర్కొన్నారు. వివేకా హత్య కేసులో అన్ని ఆధారాలు ఉన్నా అవినాష్ రెడ్డిని సీఎం జగన్ కాపాడుతున్నారని ఆరోపించారు. ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సీబీఐకి సహకరించకుండా చేసి అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారని మండిపడ్డారు. ఇది అన్యాయం, అధర్మం అని, తాను వైఎస్సార్ బిడ్డను కనుక నిజం కోసం పోరాడతానని స్పష్టం చేశారు. గతంలో కడప ఎంపీగా వైఎస్ రాజశేఖరరెడ్డి (వైఎస్సార్), వైఎస్ వివేకా సైతం ఎంపీగా గెలిచి సేవలు అందించారు. ఇప్పుడు వారి దారిలో నడవాలని వైఎస్సార్ బిడ్డన్నైన తాను కడప ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు షర్మిల. గతంలో ఏం జరిగిందో తెలియక అవినాష్ రెడ్డికి టికెట్ ఇచ్చినట్లయితే, ఇప్పుడు బాబాయ్ వివేకా హత్య కేసుతో సంబంధం ఉందని తెలిసినా ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం అన్నారు. న్యాయం కోసమే ఎంపీగా పోటీ చేస్తున్నానని, విరీరు న్యాయం వైపు ఉంటారా అన్యాయం వైపు ఉంటారా అని ప్రజల్ని ఆలోచించుకోవాలన్నారు. తాను పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు వచ్చాను. ఇక్కడే ఉంట ప్రజలకు సేవ చేస్తాను. కడప ఎంపీగా తనను గెలిపిస్తే.. కేంద్రం మంత్రిని కూడా అయి ప్రత్యేక హోదా సాధించుకొని వస్తానని షర్మిల హామీరీ ఇచ్చారు. పీ సీఎం జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు? ఆయన ఆశయాలను ఒక్కట్కైనా అమలు చేశాడా అని షర్మిల ప్రశ్నించారు. వైఎస్సార్ కొడుకు అధికారంలో ఉండి రైతులను అప్పుల పాలు చేశాడు, వైఎస్సార్ హయాంలో వ్యవసాయం పండుగ, నేడు ఏపీలో అప్పు లేని రైతు ఎక్కడ లేడు అని విమర్శించారు. పంట నష్టపరిహారం అని జగన్ మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని మోసం, 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని షర్మిల పేర్కొన్నారు.

స్కూళ్లకు రంగులు వేస్తే ... పిల్లలకు చదువు వస్తుందా

(మొదటిపేజీ తరువాయి)
తగ్గింది. జీతాలు ఇవ్వలేరు. భవన నిర్మాణ కార్మికులు పని దొరక్క ఆత్మహత్యలు చేసుకున్నారు. టీచర్లను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారు. స్కూళ్లకు రంగులు వేస్తే పిల్లలకు చదువు వస్తుందా? అంటూ ప్రశ్నించారు. రూ.పది ఇచ్చి రూ.వంద దోచేస్తుంటే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందా, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చి.. ఆస్తులను బలవంతంగా రాసుకున్నారు. ప్రజల భూములపై జగన్ పెత్తనం ఏంటన్నారు. ల్యాండ్ ట్రెటిలింగ్ యాక్ట్ రద్దు దస్త్రంపైనే రెండో సంతకం చేస్తానని ప్రకటించారు. మళ్లీ చంద్రన్న బీమా అమలు చేస్తాం. సహజంగా మారణిస్తే రూ.5 లక్షలు, ప్రమాదంలో చనిపోతే రూ.10 లక్షల బీమా కుటుంబానికి అందజేస్తాం. ప్రతీ కుటుంబానికి ఆరోగ్య బీమా కల్పిస్తాం. అందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు జారీ చేస్తాం. మండల కేంద్రాల్లో జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుచేసి బీపీ, షుగర్ ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేస్తామని అన్నారు. విధ్వంసం చేయడమే జగన్ స్వభావమని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొన్నిరోజులకే ప్రజావేదికను కూల్చి పాలన ప్రారంభించారని ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థ ద్వారా ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తున్నారని విరుచుకుపడ్డారు. జగన్ ఏపీలో ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువచ్చారని అన్నారు. ఈ సైకోను ఇంటికి సాగనంపాలని అందరిలో కసి ఉందన్నారు. జగన్ దుర్మార్గ పాలనను తుదముట్టించి ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని మాటిచ్చారు. డ్రైవింగ్‌రాని వ్యక్తి పాలనలో ఏపీ రివర్స్ గేర్‌లో వెళ్లిందని విమర్శించారు. ఎపీని రూ.13 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని ఫైర్ అయ్యారు. ఏపీకి కేంద్రం నుంచి అప్పులు వచ్చే పరిస్థితి లేదని ఆదాయం తగ్గిందని జీతాలు ఇవ్వలేరని అన్నారు. ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే పరిపాలన చేయాలన్నారు. ఇష్టానుసారం జేబ్రాండ్లు పెట్టి ఏపీని అతలాకుతలం చేశారని ఏకిపారేశారు. ఏపీలో 30వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులు పని దొరక్క ఆత్మహత్య చేసుకున్నారని వాపోయారు. ఏపీని జగన్ నియంతలా పాలించాలనుకున్నారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆధారాలతో చెబుతున్నా... ఖాయంగా....

రాజ్యాంగం రద్దు

(మొదటిపేజీ తరువాయి)
చేయాలని చూస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే బీజేపీ 400 వందల సీట్లు అంటుందని ఆరోపించారు. ప్రశ్నించినందుకు తనపై మోదీ అమిత్ షా కుట్ర చేశారని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ తనపై కేసు పెట్టిందని తెలిపారు. ఈడీ సీబీఐతో పాటు ఢిల్లీ పోలీసులు తమని భయపెట్టాలని చూస్తున్నారని, గతంలో కేసీఆర్ నూ ఇలాగే భయపడితే జనం బుద్ధి చెప్పారని అన్నారు. ఢిల్లీలో పోలీసులు, సీబీఐ ఉండొచ్చని తన దగ్గర 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారని తెలిపారు. తనను అరెస్టు చేయడానికి విరీకు పీఎం పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. మొదటిసారి సీఎం అయ్యాను. పీఎంకు గౌరవం ఇస్తానని వెల్లడించారు. మెట్రో రైలు, మూసీ ప్రక్షాలనకు నిధులు ఇవ్వండని అడిగితే అణా పైసా ఇవ్వలేదని, హైదరాబాద్‌కు కృష్ణా జలాలు అదనంగా అడిగితే ఇయ్యలేదని విమర్శించారు. పార్లమెంట్ లో మోదీ తెలంగాణను అవమానించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అండతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు గతం కంటే భిన్నమన్నారు. ఇవి ఆషామాషీ ఎన్నికలు కావని అన్నారు. ప్రజలపై స్వారీ చేసేందుకు బిజెపి రెడీగా ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలవాలని భాజపా చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని భావిస్తోందని వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు దక్కాల్సిన అవకాశాలు, నిధులు రాలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించా. మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి దిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. దిల్లీ పోలీసులతో భయపెట్టాలని చూస్తున్నారు. కేసులకు రేవంత్ భయపడడు. చర్లపల్లి జైలుకు కేసీఆర్ పంపితే తిరగబడి కొట్లాడాం. విరీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు.. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలున్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు. ఐదు రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లయినా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు చూశా. గుజరాత్ నుంచి వచ్చి తెలంగాణలో పెత్తనం చేద్దామనుకుంటున్నారు. తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య ఈ ఎన్నికల్లో పోటీ జరుగుతోదంని అన్నారు.. ప్రెస్ విరీట్ పెట్టి భాజపా కుట్రలు బయటపెడతా. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తోందో వివరిస్తా. రాజ్యాంగం మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా? మోదీ భయపెడితే బెదరడానికి ఇక్కడెవరూ లేరు అని రేవంత్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు రెండు రోజుల క్రితం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ చేశారు. మే 1వ తేదీన హాజరు కావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై రేవంత్‌రెడ్డి మరోసారి మోదీ ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పోలీసులతో తనను భయపెడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో కేసులు పెట్టినా తాను లొంగలేదని, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లొంగబోనని స్పష్టం చేశారు. కేసీఆర్ జైలుకు పంపినా భయ పడలేదని అన్నారు. మోదీ కనుసన్నల్లో ఈడీ, సీబీఐ ఉండొచ్చని.. కానీ తనకు నాలుగు కోట్ల ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. తమ ఐటీఐర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రద్దు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ముక్తా భారత్ అంటే తెలంగాణను అవమానించడమేనని చెప్పారు. బీజేపీ బండారం త్వరలోనే బయట పెడుతానని హెచ్చరించారు. ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎంపిగా గెలిపించాలని కోరారు. జనజాతర సభలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబు అన్నంత మాత్రాన... జగన్ చనిపోడు

(మొదటిపేజీ తరువాయి)
చంద్రబాబు రాజకీయమని, అలాంటి చంద్రబాబుకి ఓటేయమని అడిగే అర్హత ఎక్కడ ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా..

బుధవారం ఉదయం బొబ్బిలి మెయిన్ రోడ్ సెంటర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని సీఎం జగన్ ప్రసంగించారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటేస్తే పథకాల కొనసాగింపు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాల ముగింపు. మళ్లీ మోసపోవడం ఖాయం. ఈ ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకునేందుకు వేసే ఓటు కాదు.. ఈ ఓటుతో విరీ తలరాతలు మారుతాయి. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించేవే ఈ ఎన్నికలు. పథకాల కొనసాగింపును నిర్ణయించేవి ఈ ఎన్నికలు.. చంద్రబాబు మాటలు ఆయన దిగజారుడుతనాన్ని తెలియజేస్తున్నాయి. అయ్యా చంద్రబాబూ.. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్సార్, ఆ మహానేతకు వచ్చిన ప్రజాదరణను ఓర్వలేక అసెంబ్లీ సాక్షిగా 'నువ్వు ఆ గాలిలోనే కలిసిపోతావ్' అని అన్నమాటల్ని నేను మరిచిపోలేను. నాడు నా తండ్రిని, నేడు నన్నూ.. ఈ ప్రజా క్షేత్రంలో ఎదుర్కొనలేక నువ్వు మాట్లాడే మాటలు నీ నేర ప్రవృత్తికి అద్దం పడుతున్నాయి. బాబు మెంటల్ హెల్త్ ఏ స్థాయిలో ఉందో ప్రజలంతా అర్థం చేసుకోవాలి. కానీ, చంద్రబాబు అనుకుంటే జగన్ చనిపోడు జగన్‌ను ప్రజలే రక్షించుకుంటారు. అవ్వాతాలు, అక్కాచెల్లెమ్మల ప్రార్థనలు, దీవెనలే నాకు శ్రీరామరక్ష వలంటీర్ల ద్వారా మళ్లీ సంక్షేమం కొనసాగాలన్నా, వైద్యం ఆరోగ్య సేవలు.. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలన్నా.. ఫ్యాన్ గుర్తును రెండుసార్లు నొక్కాలి. 175కి 175 ఎమ్మెల్యే స్థానాలు, 25 ఎంపీ స్థానాలు వైఎస్సార్‌సీపీకే రావాలి. దేశంలో ఎన్నడూ జరగని విధంగా, రాష్ట్రంలో మునుపెన్నడూ చూడని రీతిలో 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాలు మొత్తం రెండొందల స్థానాలకు ఏకంగా 100 స్థానాలు నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు పోటీకి దిగుతున్నారు. సామాజిక న్యాయం ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోండి. వైఎస్సార్‌సీపీ తరపున బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎస్. వెంకట చిన అప్పలనాయుడు పోటీ చేస్తున్నారు. ఆయన్ని గెలిపించి సామాజిక న్యాయాన్ని గెలిపించాలి. విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలని ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

పేగులు మెడలు వేసుకుంటా గుడ్లు పీకుతా అన్న....

రేవంత్‌పై చర్యలు ఏవి..?

(మొదటిపేజీ తరువాయి)
కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ లో కేసీఆర్ ప్రసంగించారు. ఇవాళ ఈసీ నా విరీద నిషేధం విధించింది. 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారం చేయొద్దని ఆదేశించింది. ఇదే రేవంత్ రెడ్డి నీ పేగులు మెడలు వేసుకుంటా.. నీ గుడ్లు పీకుతా అని అడ్డగోలు మాటలు మాట్లాడితే రేవంత్ రెడ్డి విరీద నిషేధం పెట్టలేదు. కానీ నా విరీద నిషేధం పెట్టింది. ఈ 48 గంటలు నా ప్రచారాన్ని నిషేధిస్తే దాదాపు 96 గంటలు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేస్తారు. కాంగ్రెస్ దుష్ట పరిపాలనకు అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 15 రోజుల నుంచి వడ్లు కొనకపోతే తట్టుకోలేక వడ్లు ఆరబెడుతూ ఓ రైతు అక్కడనే గుండె ఆగిపోయి చనిపోయాడు. ఈ రోజు కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ఈ ఎన్నికల్లో వారే గెలిస్తే మళ్లీ మోసం చేస్తారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. విరీ తరపున ఉన్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కేసీఆర్ కోరారు. పార్లమెంట్ ఎన్నికలు తరుణంలో విరీ అందరు కూడా ఇంత ఆవేశ పూరితంగా ఇక్కడిక రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ రోజు ఎక్కువ టైం లేదు నాకు. ఈసీ నా విరీద నిషేధం పెట్టింది. మహబూబాబాద్ అభివృద్ధి చెందాలని, మనందరం కూడా ఆలోచన చేసి రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన దీన్ని జిల్లాగా ఏర్పాటు చేసుకున్నాం. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాను రద్దు చేస్తామని చెబుతుంది. మహబూబాబాద్ జిల్లా ఉండాల్నా..? పోవాల్నా మహబూబాబాద్ జిల్లా ఉండాలంటే, ఈ ముఖ్యమంత్రి మెడలు వంచాలంటే ఇక్కడ మాలోత్ కవిత గెలవాలి. మహబూబాబాద్ జిల్లాను కేసీఆర్ ఏర్పాటు చేసిండు మరి ఉండాల్నా ఊడిపోవాల్నా జిల్లా ఉండాలంటే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి, మాలోత్ కవిత గెలవాలి అని కేసీఆర్ సూచించారు. మ ఏరియాలో తాగునీరు వచ్చేది కాదు. కాంగ్రెస్ 59 ఏండ్ల పాలనలో ఎస్సారెస్పీ స్టేజ్ 2 అని చెప్పి ఎన్నడూ నీళ్లు తీసుకురాలేదు. కాళేశ్వరం కట్టిన తర్వాత నేను చాలా కష్టపడి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వెన్నవరం కాల్వ తవ్వాక నీళ్లు వచ్చాయి. ఈ ఏడాది నీళ్లు రాలేదు. ఏ కారణం చేత, ఎందువల్ల రాలేదో ఆలోచించాలి. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి, అడ్డగోలు హామీరీలిచ్చి రైతుల ఉసురు పోసుకుంటున్నది. రైతుబంధు ఇవ్వలేదు. మహిళలకు రూ. 2500 వచ్చాయా తులం బంగారం వచ్చిందా? ఏది కూడా రాలేదు. కానీ అనేక హామీరీలు ఇచ్చారు. ఒక్కటే ఒక్క హామీరీ ఉచిత బస్సు నెరవేరిస్తే, భయంకరంగా ఆటో రిక్షా కార్మికులు రోడ్డున పడ్డారు. ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు. బతుకులు ఆతగమైపోతున్నాయి. ఒక స్కీం పెడితే మంచిదే కానీ ఆ స్కీం పెట్టినప్పుడు వచ్చే బాధలు, ఇబ్బందులు గమనించి ఆటో రిక్షా కార్మికులకు న్యాయం చేయాలి. ఆ న్యాయం జరిగేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

అయోధ్యలో రాష్ట్రపతి పూజలు

అయోధ్య మే 1(నిఘా న్యూస్): అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్ము అయోధ్య ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఆమెకు యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, రాష్ట్ర మంత్రి సూర్య ప్రతాప్ షాహి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా అయోధ్యలోని హనుమాన్ ఘూరీ దేవాలయాన్ని వెళ్లి హనుమంతుని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్యలోని రామ మందిరానికి వెళ్లారు. సాయంత్రం సూర్య మహా హరతి కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అనంతరం ముర్ము తిరిగి ఢిల్లీకి పయనమయ్యారు. అయితే అయోధ్యకి వెళ్లిన భారత రాష్ట్రపతుల్లో ముర్ము మూడో వారు. అయోధ్యకు వెళ్లిన తొలి రాష్ట్రపతి జ్ఞానీ జైల్సింగ్. 1983లో భారత రాష్ట్రపతిగా జ్ఞానీ జైల్సింగ్.. అయోధ్యకు వెళ్లారు. స్థానిక హనుమాన్ ఘూరీ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక రెండో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్. 2021లో ఆయన అయోధ్యలోని రామ్ లల్లాలో రామనాథ్ కోవింద్ సందర్శించుకొని ప్రార్థనలు చేశారు. ఇక అయోధ్యను సందర్శించిన మూడో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే అయోధ్య నిర్మాణం తరవాత సందర్శించిన వారిలో ముర్ము తొలి రాష్ట్రపతిగా చరిత్ర కెక్కారు.

కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)
మహేశ్వర్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అప్పటి నుంచి ఆయన కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరిగింది. దీంతో ఇవాళ బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రిజైన్ చేసిన ఇంద్రకరణ్ రెడ్డి..తన రాజీనామా లేఖను కేసీఆర్ కు పంపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే బీఆర్ఎస్ కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్ , కడియం శ్రీహరి, తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ లో చేరారు. అలాగే ఆదిలాబాద్‌కు చెందిన మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలాచారి కాంగ్రెస్‌లో చేరారు.

ఈనెల 13న... వారణాసిలో మోడీ నామినేషన్

వారణాసి మే 1(నిఘా న్యూస్): ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. మే 13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడిరచాయి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 2014 ఎన్నికల నుంచి వారణాసిలో మోదీ ఎన్నికవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ప్రత్యర్థిగా యూపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. వారణాసి లోక్‌సభ స్థానానికి ఎన్నికల చివరి దశ అంటే ఏడో దశలో జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది. అందుకోసం మే 7వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు ఒక రోజు ముందు మోదీ నామినేషన్ వేయనున్నారు. ప్రధాని మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్‌ను ఏర్పాటు చేసింది.

పోరాటమే నా ఊపిరి

ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ కోసం పోరాడుతా

కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ కెసిఆర్

మహబూబాబాద్,మే1(నిఘా న్యూస్): తెలంగాణ ప్రజలను కాపాడాలని, రాష్ట్రాన్ని ఆగం కానివొద్దని పోరాటం చేస్తున్నాను అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. నా ప్రాణం ఉన్నంత వరకు ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణకు అన్యాయం జరగనివ్వను అని హామీరీ ఇస్తున్నా అని కేసీఆర్ తేల్చిచెప్పారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ లో కేసీఆర్ ప్రసంగించారు. ఈ దేశంలో నరేంద్ర మోదీ ఏమన్న పని చేసిండా అంటే ఏం లేదు. రూ. 15 లక్షలు ఇస్తామన్నాడు. వచ్చాయా బేటీ పడావో బేటీ బచావో, అమృత్ కాల్, మన్ను కాల్.. మషానం కాల్ అన్ని నినాదలే తప్ప ఏ ఒక్క పని జరగలేదు. నరేంద్ర మోదీ గోదావరిని ఎత్తుకుని పోతా అంటే సీఎం నోరు మూసుకుని ఉన్నాడు. ఇప్పటికే కృష్ణా నదిని కేఆర్ఎంబీకి అప్పజెప్పారు. ఇవాళ ఖమ్మం పట్టంలో మురికి నీళ్లు వస్తున్నాయి. మహబూబాబాద్ నియోజకవర్గంలో డోర్నకల్, నర్సంపేటలో భయంకరంగా మంచినీళ్ల సమస్య వస్తుంది. ఎనిమిదేండ్ల పాటు మంచిగా ఉన్న కరెంట్ ఎక్కడ, భగీరథ ఎక్కడ పోయిందని ఆలోచించాలి. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులను గౌరవించలేదు. కానీ బీఆర్ఎస్ హయాంలో బంజారా భవన్, సేవాలాల్ భవన్ కట్టుకున్నాం. పది శాతం రిజర్వేషన్లు పెట్టుకున్నాం. గిరిజన తండాలన్నీ జీపీలు చేశాం. కాబట్టి గిరిజన బిడ్డలు విరీ ప్రతాపం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చూపించాలి అని కేసీఆర్ కోరారు.

జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలకు తెలుసు

భూమి మీద హక్కుల కోసమే రీ సర్వే చేయించా

చంద్ర బాబుకు ఓటేస్తే మోసపోవడం ఖాయం

పాయకరావు పేట సభలో సిఎం జగన్

అనకాపల్లి,మే1 (నిఘా న్యూస్): ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై కూడా చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నాడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జగన్ భూములు ఇచ్చేవాడే కానీ.. భూములు తీసుకునే వాడు కాదు. భూములపై సర్వహక్కులు కల్పించడమే ల్యాండ్ ట్రెట్లింగ్ యాక్ట్.. భూములపై సమగ్ర సర్వే చేయించి.. వారికే హక్కులు కల్పిస్తున్నామని సీఎం జగన్ అన్నారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, జగన్ ఎలాంటి వాడో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అసలు ల్యాండ్ ట్రెటిలింగ్ యాక్ట్ గురించి బాబుకు తెలుసా.. విరీ భూముల విరీద విరీకు సర్వహక్కులూ కల్పించడమే ఈ యాక్ట్ ఉద్దేశ్యం. 100 సంవత్సరాల క్రితం బ్రిటిషర్లు ఉన్నప్పుడు సర్వే జరిగింది. ఆ తర్వాత సర్వే జరగలేదు. గ్రామ సచివాలయాల్లో 15 వేల సర్వేయర్లను పెట్టించి ఇలా సర్వే గతంలో ఎవ్వరూ

మేడే సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండలం సీఐటీయు అధ్యక్షులు దాసరి బాబు మున్సిపల్ సీఐటీయు యూనియన్ అధ్య క్షులు యాదగిరి, శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ రవి మున్సిపల్ సూపర్ వైజర్ లు రంజిత్, బాలకృష్ణ, రాజిరెడ్డి, జీవన్ మరియు సిఐటియు నాయకులు యాదగిరి చారి దానంజయ్య వేణుమాదవ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

-బాలాపూర్, మే 1 (నిఘా న్యూస్):

పాకాలలో ఆటో యూనియన్ చలివేంద్రం

తిరుపతి రూరల్, మే 1 (నిఘా న్యూస్): చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బాలాజీ లగేజీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం యూనియన్ నాయకుడు రమేష్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ప్రయాణికులకు వేసవి దాహార్తిని తీర్చడానికి వారికి సౌకర్యంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద,రాజ, రవి,భార్గవ్, నరసింహ, రాజేష్, హరి, సుధా, మురగయ్య, ఏకాంబరం, గజ, మహేష్,లోకేష్,బాబ్జాన్, ముబారక్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

నేలకొండపల్లి, మే 1 (నిఘా న్యూస్): నిరంతరం ప్రజా సేవలో నిలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లిలో ప్రధాన సెంటర్ లో కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాంరెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలం లోనే ఆరు గ్యారెంటీ ల్లో ఐదు అమలు చేస్తోన్నదని అన్నారు. త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ప్రకటించారు. పదేళ్లు పాలించి ప్రజా సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్, మత విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీ నీ నమ్మొద్దని కోరారు. రాష్ట్రంలో రెండు రాజకీయ పార్టీలు డ్రామాలడుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. మీ వాడిని ఆదరించండి,నేను మీ వాడినని చేగొమ్మ స్వగ్రామం అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఎంపీగా జిల్లా ప్రజలకు మంచి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో మేయర్ ప్రచారం

మేడిపల్లి, మే 1 (నిఘా న్యూస్): మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా 5వ డివిజన్ అధ్యక్షులు మునికుంట్ల కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బిపిఎం కాలనీ, భూలక్ష్మి కాలనీలో నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత 420 హామీలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుళ్లేపల్లి సత్యనారాయణ గౌడ్, ప్రదీప్ కుమార్, ప్రమోద్ కుమార్, రాజు మల్లేష్ యాదవ్, సుభాన్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపిద్దాం: తుంగతుర్తి

మేడిపల్లి, మే 1 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ లోని పలు డివిజన్ లలో శనివారం పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పలు కాలనీలలో ప్రచారం చేసారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో సునీత రెడ్డినిపీర్జాదిగూడమున్సిపల్‌కార్పొరేషన్‌లోభారీమెజారిటీ గెలిపించు కునేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల వలె పనిచేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మహిళాఅధ్యక్షురాలు శ్రీలత నాయక్, కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు, ఎస్ టి సెల్, ఎస్సీ సెల్ నాయకులు మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో.. మతోన్మాదం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి

మధిర, మే 1 (నిఘా న్యూస్): మేడే పోరాట స్ఫూర్తితో మతోన్మాదం ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ-సిపిఐ అనుబంధ సంఘాలు సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి పేర్కొన్నారు. 138 వ మే డే సందర్భంగా మండల పరిధి మదుపల్లిలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నవరపు సత్యనారాయణ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మే డే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామంలో భారీ ప్రదర్శన,ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద మందడపు రాణి అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో మందడపు రాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్యతకు పోరాటాలకు మేడే మార్గదర్శిగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. బిజెపి విధానాలు కార్మిక వర్గం ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు. మేడే చరిత్రను భారతదేశ కార్మికుల పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తుందని విమర్శించారు. కార్మికవర్గ నాయకులను గెలిపించుకోవాలి: పంగా శేషగిరిరావు, కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మిక చట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ,వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రాజ్యాగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను రక్షించుకోవాలని,అందుకు మే 13న జరుగుతున్న ఎన్నికల్లో కార్మికవర్గ నాయకులను గెలిపించుకోవాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రంగు నాగ కృష్ణ,జల్లా బ్రహ్మం,మడపల్లి గ్రామం సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచార రథాలను ప్రారంభించిన సత్యా రెడ్డి

విశాఖపట్నం, మే 1 (నిఘా న్యూస్): విశాఖ నార్త్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లక్కరాజు రామారావు ఆధ్వర్యంలో భారీ కార్యకర్తలు అభిమానులతో జరిగిన ప్రచార ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన పి.సత్యా రెడ్డి పాల్గొన్నారు. ఈ ర్యాలీలో నార్త్ నియోజకవర్గంలో గల సీతంపేట వినాయక గుడి నుండి ఈ కార్యక్రమం మొదలైంది. స్థానిక ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు ను తెలుసుకొని పరిష్కారానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్యా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కు పూర్వ వైభవం తీసుకు రావటంలో కాంగ్రెస్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిల శ్రమిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ హక్కులు కాపాడుకోవాలి అన్న, స్టీల్ ప్లాంట్ ప్రభుత్వం సంస్థగా ఉండాలన్న, ఇండియా కూటమి కి తప్పక మీరు అంత ఓట్ వెయ్యాలి అన్నారు. ఎన్నికల కోసం ఎన్నో మాటలు హామీలు ఇస్తారు. కానీ ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ ఒక్క కాంగ్రెస్ అని గుర్తించి ప్రజలు కాంగ్రెస్ పక్షం ఉండాలి అన్నారు. ఇక్కడ ఈ జనం చూస్తూ ఉంటే మా కాంగ్రెస్ విజయం ఖాయంగా కనిపిస్తుంది. అనంతరం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రామారావు మాట్లాడుతూ నార్త్ లో ఉన్న సమస్యలు నాకు తెలుసు ప్రతి ఇంటికి వెళ్ళే చనువు నాకు ఉంది. ప్రజలతో కలిసిపోతూ ఇబ్బంది లేకుండా అన్నిటికి పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వజ్జిపర్తి శ్రీనివాసులు, గుత్తల శ్రీనివాస్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏటూరు నాగారంలో మే డే వేడుకలు

ఏటూరు నాగారం, మే 1 (నిఘా న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో బుధవారం 138వ అంతర్జాతీయ దినోత్సవం మేడే పురస్కరించుకొని సిపిఎం పార్టీ సిఐటియు ఆధ్వర్యంలో రామన్నగూడెం,రాంనగర్, కోయగూడెం ఎల్లాపుర్, ములకట్ట, రాంపూర్ అగ్రహార్, రొయ్యూరు, శంకరాజపల్లి, చిన్న బోయినపల్లి, శివాపురం, గోగుపల్లి గ్రామాలతోపాటు ఏటూరునాగారం టౌన్, సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి, ఆకుల వారి గణపురం వై జంక్షన్ సిపిఎం ఆఫీస్, ఎలక్ట్రిషన్, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్,ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి.దావూద్ మాట్లాడుతూ మే డే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో మార్మోగించారు. 137 సంవత్సరాల క్రితం ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు,కర్షకులు, ఉద్యోగులు 16 నుండి 18 గంటల పని దినాల్ని తగ్గించాలని పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న కార్ల్ మార్క్స్ ఫోర్ నినాదం శ్రామికుల చైతన్యాన్ని రగులు కొలిపిందని చివరికి పాలకవర్గాల మెడలు వంచేలా చేసిందని అందుచేతనే ప్రపంచ కార్మికుల ఐక్యతకు స్ఫూర్తినిచ్చే మహోజ్వలిత పోరాటఘట్టం నేడు దేశంలో కార్మికుల దుస్థితి పాలకవర్గాల నియంతృత్వ పోకడలను గమనిస్తే మళ్లీ మేడే ఆవిర్భావం నాటి నిరంకుష ధోరణులు పురావృత మౌతున్నాయనటానికి నిదర్శనం అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా మార్చి కార్మికుల హక్కుల్ని హరించి వేస్తూ రాజ్యాంగ ఫలాలు సవరణలకు భీజం వేస్తున్న తీరు అర్థం అవుతుందని దావూద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. సర్వర్, బోటా.రమణయ్య, ఎండి. సులేమాన్, జి.సత్యం, ఎన్.నారాయణ, ఇ.కిరణ్, అరుణ కాలిక, నాగదేవి, గంగాధర్, వెంకన్న, సునీల్ నర్సింగరావు, యాకూబ్, అంకుషావలి, రెడ్డి వెంకట్ రెడ్డి, బి నర్సింహులు, అల్లా, హమాలీ జిల్లా అధ్యక్షులు బి.విష్ణు, కోడి కృష్ణ చంద్రారెడ్డి సిఐటియు మండల అధ్యక్షులు బాలోజి.రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిటమట రమేష్, కృష్ణ సంజీవ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సింహాచలంలో టిడిపి కార్యాలయం ప్రారంభం

తరలివచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు

హాజరైన టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సతీమణి

సింహాచలం, మే 1 (నిఘా న్యూస్): భీమిలి మాజీ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారదమ్మకు సింహాచలంలో ఘన స్వాగతం లభించింది. 98 వ వార్డు వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాసరావు అధ్వర్యంలో దేశం కార్యలయం నుండి మార్కెట్ ఏరియా వరకు ర్యాలీగా వెళ్ళి బాణాసంచాతో స్వాగతం పలికారు . అక్కడనుండి నేరుగా మధ్యవీధిలో ఏర్పాటుచేసిన టీడీపీ కార్యాలయాన్ని హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు. ఈ మేరకు శారదమ్మకు అడుగడుగునా మహిళలు నుదుటున కుంకుమ దిద్ది హారతులతో నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా శారదమ్మ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి మహిళలకు రక్షణ కరువైందన్నారు. జగన్ ప్రభుత్వం మహిళల పట్ల వివక్ష చూపుతోందన్నారు. మంత్రులు శాసనసభలో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడినా జగన్ మౌనం వహించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేటర్ పి.వి.నరసింహం అధ్వర్యంలో కో%-%ఆపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షులు బంటుబిల్లి మహేష్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసింహం మాట్లాడుతూ విశాఖ పార్లమెంటు నియోజక అభ్యర్థిగా ఎమ్.భరత్‌ను, భీమిలి నియోజకవర్గ శాసనసభ్యునిగా గంటా శ్రీనివాసరావుకు సైకిల్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాసరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి సురిబాబు, బీజేపీ అధ్యక్షుడు బి.అప్పలనాయుడు, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి సతివాడ శంకరరావు, టీడీపీ నాయకులు గుడిసి శంకరరావు, శీర కృష్ణ, కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు రాజనాల సత్యారావు, వార్డు మాజీ అధ్యక్షులు ఎం.కె.గోపాల్, లండ బాబుజి, జనసేన జనరల్ సెక్రెటరీ ముద్దాడ అనిల్ కుమార్, తెలుగు యువత అధ్యక్షులు గుసిడి అవినాష్, మజ్జి చంద్ర శ్రీనివాసు, లండ పెద్ద శ్రీనివాస్, లండ వెంకట్రావు, మజ్జి శ్రీనివాసు(బన్ని) అశోక్, చినబాబు, ముత్యాలు, గంట్ల నాగరాజు, తిరపతి శ్రీను, కె.రామకృష్ణ కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ కు ఓటేద్దాం సునీతను గెలిపిద్దాం

బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి

బోడుప్పల్, మే 1 (నిఘా న్యూస్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 8, 9వ డివిజన్ లో బిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సునీత రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు వివరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో 21 డివిజన్ కార్పొరేటర్ సుమన్ నాయకత్వంలో వివిధ కాలనీలో పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదో డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ బి బ్లాక్ కార్యదర్శి కిషోర్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేటర్లు చందరగౌడ్, సీసా వెంకటేష్ గౌడ్, బొమ్మక్ కళ్యాణ్, మోదుగు శేఖర్ రెడ్డి, దానగల్ల యాదగిరి, పులకండ్ల జంగారెడ్డి, రమేష్, దిలీప్, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

తిరుపతి రూరల్, మే 1 (నిఘా న్యూస్): పాకాల మండలం సిఐటి నాయకుడు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ అమెరికా నగరంలో 1886లో కార్మికులు తమ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి అంతర్జాతీయంగా ఉద్యమం పెళ్లు ఉబికి,కార్మికులు తమ హక్కులను సాధించుకున్న దినమున మేడేని నిర్వహించుకోవడం ప్రారంభించారని తెలిపారు. నాటినుండి నేటి వరకు అంతర్జాతీయంగా కార్మికులు మేడే ని నిర్వహించుకోవడం ఆనవాయితిగా వస్తుందని అన్నారు. పాకాల ఆర్టీసీ బస్టాండ్ నుండి చిత్తూరు రోడ్డు కూడలి వరకు నినాదాలతో మేడే సందర్భంగా కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అరకొర జీతాలు ఇచ్చి కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరు తమ హక్కులను తిరిగి సాధించు కోవడానికి ఐక్యంగా కలిసి పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరి ప్రకాష్,మురళి గుణ నరేంద్ర రవి,పంచాయతీ కార్మికులు,ఆటో కార్మికులు,వివిధ వర్గాల్లో పనిచేస్తున్న కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

పులివర్తిలో నేడు హలో లోకేష్ కార్యక్రమం

తెలుగు యువత అధ్యక్షుడు కనుమూరి సురేష్ చౌదరి

తిరుపతి రూరల్, మే 1 (నిఘా న్యూస్): పాకాల మండలం స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం చంద్రగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కనుమూరి సురేష్ చౌదరి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివర్తివారిపల్లి మైదానంలో గురువారం మధ్యాహ్నం హలో లోకేష్ కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని,చంద్రగిరినియోజకవర్గం మండలాల్లోని యువత భారీ ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కనుమూరు సురేష్ చౌదరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత నారా లోకేష్ తో విద్య,ఉద్యోగ,నైపుణ్య శిక్షణ, ఫీజు రియంబర్స్మెంట్,వారి భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలను నేరుగా చర్చించవచ్చని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని అంశాలు ప్రజలకు బాగా ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ విజయానికి మొగ్గు చూపుతున్నారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి కోటలో టిడిపి జెండా ఎగరవేసి డంకా మోగించడం తద్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసిపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద,టిడిపి సీనియర్ నేత కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ లో కొండాకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

బాలాపూర్, మే1 (నిఘా న్యూస్): చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి పాల్గొన్నారు. బాలాపూర్ 17వ వార్డ్ 342 బూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, 349 బూత్ అధ్యక్షులు పెద్దింటి సుధాకర్, ఉపాధ్యక్షులు సంబె రవి కుమార్, ముద్దం లక్ష్మారెడ్డి, ఎం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు రామిడి శేఖర్ రెడ్డి, జూరాల వెంకటేష్, అర్జున్ గౌడ్, శ్రీశైలం, జే నరేష్, బంగారు బాలకృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ రావు నగర్ లో బిఆర్ఎస్ ప్రచారం

సైనిక్ పురి, మే 1 (నిఘా న్యూస్): మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బుధవారం లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏ పథకం అమలు చేయడం లేదని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మైనార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దిన్, మహేష్ గౌడ్, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి తాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రమోహన్ స్మారకార్థం క్రికెట్ పోటీలు

ముస్తాబాద్, మే 1 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించడం జరిగింది. ఇటీవల పోతుగల్ గ్రామానికి చెందిన వరి చంద్రమోహన్ చిన్న వయసులోనే అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది.వారి స్మారకార్థం జిల్లా స్థాయి పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి.ఈ పోటీలో దాదాపు 40 టీములు పాల్గొనడం జరిగిందని మృతుని సోదరుడు వరి వెంకటేష్ తెలిపారు.వరి చంద్రమోహన్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథులుగా గౌరవ మాజీ సర్పంచ్ గౌతమ్ రావు బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు వరి వెంకటేష్ నాయకులు కోల కృష్ణ ఆర్గనైజేషన్: ఆది శేఖర్ కోడిముంజ శ్రీనివాస్,కాలేరు భానుచందర్, భరత్ ,వినయ్ శ్రీకాంత్,విజయ్, గ్రామ యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముస్తాబాద్ లో బిఆర్ఎస్ ప్రచారం

ముస్తాబాద్, మే 1 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గడప గడపకు ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు తాడేపు అనిల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రమోదరావు గ్రామశాఖ ఉపాధ్యక్షుడు బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కడమంచి దేవేందర్, కేటీఆర్ సేన సోషల్ మీడియా ఇంచార్జి నరేంద్రచారి, నవీన్, రాజు, శివరాత్రి రాజు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు కేంద్రం ఆసరా

బిజెపి నేతల ఇంటింటి ప్రచారం

బాలాపూర్, మే 1 (నిఘా న్యూస్): ముద్ర లోన్ల ద్వారా చిరు వ్యాపారులకు కేంద్రం ఆసరా అవుతుందని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం బీజెపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం బడంగ్పేట కార్పొరేషన్ లో గడప గడపకు బీజేపీ, ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో చిరు వ్యాపారులు, స్ట్రీట్ వెండర్స్ కు కేంద్రం 10వేల రూపాయల ఇచ్చి ఆదుకుందని గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యకర్తలకు కొండా విశ్వేశ్వరరెడ్డిని భారీ మేజార్టీతో గెలిపించేందుకు ఈ పది రోజులు కష్టపడాలని సూచించారు. ప్రజల్లో ప్రధాని నరేంద్ర మోడీపై పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో నామ రూపాలు లేకుండా పోతాయని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేవైఎం రాష్ట్ర, జిల్లా నాయకులు గుర్రం మల్లారెడ్డి, నడికుడి యాదగిరి, రాజు, అనిత ప్రభాకర్ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, చిత్రం శ్రీను, కుంటి భాస్కర్, రాహుల్ లోకం, రేసు నర్సింహారెడ్డి, జంగారెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, కొండల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ సైదులు, మహేందర్, లక్ష్మణ్, మల్లేష్, తిరుమలేష్ వెంకటేష్, పవన్ కిరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగన్మోహన్ రెడ్డి గెలిపించాలి

ఆత్మీయ సమావేశంలో వైఎస్ఆర్సీపీ నాయకుల పిలుపు

టెక్కలి, మే 1 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉందని వైఎస్ఆర్సీపీ నాయకులు పిలుపు ఇచ్చారు.బుధవారం టెక్కలి ఆదిత్య కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా శ్రీకాకుళం ఎం.పి. అభ్యర్థి పేరాడ తిలక్, అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, నియోజకవర్గం పరిశీలకులు కాయల వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా, ప్రజలకు అనుకూలంగా పనిచేసే జగనన్నను కాపాడుకోవాల్సిన భాధ్యత మన అందరిపై ఉందని, జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చెయ్యలేకపోతే టెక్కలి నియోజకవర్గాన్ని ఇంకా పేదరికంలోకి నెట్టేస్తారని అన్నారు. శ్రీకాకుళం జిల్లా ప్రయోజనాలు కోసం టెక్కలి నియోజకవర్గంలో సంతబొమ్మాళి మండలం, మూలపేటలో పోర్టు నిర్మించి,నందిగాం మండలంలో ఆఫ్ షోర్ రిజర్వాయర్ ఇచ్చారన్నారు. ఎన్నో దశాబ్దాల కాలం నుంచి వెంటాడుతున్న కిడ్నీ సమస్యకు శాస్విత పరిస్కారం కోసం పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ను స్థాపించారని అన్నారు. పలాస, ఇచ్చాపురం నియోజకవర్గాల్లో 800 పైగా గ్రామాలకు శుద్ధి చేసిన మంచి నీటి జలాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.గతంలో మనం చెప్పిన హామీలన్నీ 99 శాతానికి పైగా అమలు చేశామని, మన మేనిఫెస్టో ప్రజలుకు చూపించి ఓట్లు అడగాలని,రానున్న మరో 12 రోజుల్లో జరగనున్న ఎన్నికల సంగ్రామంలో శ్రీకాకుళం జిల్లాలో, టెక్కలి నియోజకవర్గంలో వైస్సార్సీపీ జెండా విజయ కేతనం ఎగురవేయాలని కోరారు. శ్రీకాకుళం ఎం.పి. అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాడ తిలక్ ని, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయుచున్న దువ్వాడ శ్రీనివాస్ ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జడ్పీటీసీలు,ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు,మండల పార్టీ అధ్యక్షులు, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షులు,జే.సి.ఎస్. కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు,వివిధ హోదాలో గల నాయకులు,కార్యకర్తలు,వాలంటీర్స్, అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు.

ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి

- టీడీపీ కార్యాలయంలో పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి

ఖమ్మం, మే 1 (నిఘా న్యూస్): విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్య మంత్రి సీనియర్ ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాల్సిందే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాంరెడ్డి తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రత్న ఇవ్వాలని చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమానికి మద్దతు తెలిపి ఆయన, రఘు రాం రెడ్డి కలిసి కార్డులపై సంతకాలు చేసి పోస్టు చేశారు. అనంతరం పార్టీ నేతలు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేత్తినేని హరీష్ లతో కలిసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లో అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు.ఆ ఫలితంగానే కొత్త వారు రాజకీయాల్లో రాణించగలుగుతున్నారు అని ప్రశంసించారు. ఎమ్మెల్యే, ఎంపీలు, మంత్రులుగా అనేకమందికి ఎన్టీఆర్ రాజకీయ జీవితం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, విద్యా, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, నాయకులు ఎండీ.ముస్తఫా, కొప్పుల చంద్రశేఖర్ రావు, బాణోతు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో మేడే ఉత్సవాలు

శ్రీకాకుళం, మే 1 (నిఘా న్యూస్): జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో 138వ మేడే ఉత్సవాలు ఏ.ఐ.టి.యు.సి.ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం,సివిల్ సప్లై గోడౌన్,మార్కెట్ యార్డు, రామలక్ష్మణ జంక్షన్,చిత్తరంజన్ వీధిలో హోల్ సేల్ మెడికల్ కళాసీలు మేడే సందర్భంగా ఎర్ర జెండాలను ఎగురవేసి కార్యక్రమం జరిపారు. అనంతరం గ్రాండ్ హోటల్ ఆవరణ నుండి సూర్యమహాల్ జంక్షన్ వరకూ కార్మికులు ఎర్ర జెండాలను చేతబూని ప్రదర్శన చేశారు.మేడే వర్ధిల్లాలి,ప్రపంచ కార్మికులారా ఏకం కండి,పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్పా,ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినదించారు.ఈ సందర్భంగా ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు,జిల్లా నాయకులు టి.తిరుపతి రావు,ముఖ్య సలహాదారు చిక్కాల గోవిందరావు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు, ఎన్.పార్థసారథి, కె.వేణుగోపాల రావు, ఆర్.గణేష్ తదితరులు మాట్లాడుతూ అమెరికా దేశంలో చికాగో నగరంలో 1886లో ఎనిమిది గంటల పనిదినం అమలు చేయాలని పోరాటం చేస్తున్న కార్మికులపై పాశవిక కాల్పులు జరిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బాబురావు, జే.గురుమూర్తి, డి.కూర్మారావు, జీ.శ్రీను, ఎల్.రాజు,ఎం. యర్రయ్య, కన్నయ్య,నరసింహమూర్తి, లక్ష్మీ నర్సయ్య, శ్యామలరావు, కె.శ్రీను, సతీష్, దుర్గారావు, ఎల్.రమణ, ఉప్పాడ సూర్యనారాయణ, తారక, రసూల్, రామచంద్ర, చుక్క రాము, నాగుల తవుడు, ఎన్.కృష్ణ మూర్తి, బలగ శ్రీరామ్మూర్తి,టి.ఇందు, మంగ వేణి, రమణమ్మ, లక్ష్మీ, రామలక్ష్మీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మీదే జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మౌలాలి, మే 1 (నిఘా న్యూస్): కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మేడే సందర్భంగా మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘం, పెయింటర్ సంఘం, కార్మిక సేవా సంఘం వారి ఆధ్వర్యంలో తాపీ, పెయింటర్ కార్మికులు, పారిశుధ్య కార్మికులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మేడే శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్మికులుగా మీకున్న సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఆ దిశగా నా సహాయ సహకారాలు పూర్తిగా మీకు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్, బాబు, చిన్న దుర్గయ్య, కత్తుల రాజ్ కుమార్, కొయ్యడ జయపాల్, నరహరి, కరుణాకర్, మౌల, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో మే డే ఉత్సవాలు

శ్రీకాకుళం, మే 1 (నిఘా న్యూస్): ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మే డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మేడే సందర్భంగా స్థానిక రామలక్ష్మణ జంక్షన్ నుండి ఏడు రోడ్లు జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ జెండా ఎగరవేసి నినాదాలు చేశారు. ఏఐటీయూసీ నాయకులు టి. తిరుపతి రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో హక్కుల కోసం సాగె పోరాటాల్లో కార్మికులు అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కటపటి. వేణుగోపాల్, కళ్యాణి. అప్పలరాజు మాట్లాడుతూ పోరాటాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు ఎన్. బాబూరావు, ఎన్.పార్థసారధి, జె.గురుమూర్తి, ఏ.పెద్ద మణి,రామచంద్ర, ఆర్.గణేష్, రసూల్, సోగ్గాడు, అరుగుల రమణ తదితరులు పాల్గొన్నారు.

రెండుసార్లు ఎంపీగా గెలిచి..

- ఏమీ చేయలేని కిషన్ రెడ్డిని ఓడించాలి
- కాంగ్రెస్ అభ్యర్థి దానం గెలుపు కోసం ప్రచారం
- సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ

హైదరాబాద్, మే 1 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేసి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంతి కుమార్ చౌదరి యాదవ్ పిలుపునిచ్చారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, సికింద్రాబాద్ లోక్ సభ స్థానం నుంచి రెండు సార్లు గెలిచి ఏలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాబట్టి ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానం నాగేందర్ ను గెలిపించడం కోసంతమపార్టీఇంటింటా ప్రచారం నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కేంద్రంలో అధికారంలోకి వస్తే హైదరాబాద్ నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా చేస్తాయని కెటిఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి రిజర్వేషన్లను ఎత్తివేసి ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బ్రహ్మయ్య, చిట్టిబాబు, లక్ష్మి, శంకర్ ఐలయ్య, సత్యనారాయణ, కుమారి పాల్గొన్నారు.

ఈటలను భారీ మెజారిటీతో గెలిపిస్తాం

కార్పొరేటర్ బండారు శ్రీవాణి

రామంతపూర్, మే 1 (నిఘా న్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రామంతపూర్ డివిజన్ లో అన్ని బూతులలో ప్రచారం సాగింది. ప్రచారం కార్యక్రమంలో భాగంగా బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు రేవు నరసింహ కురుమ, బుర్ర రాజేశ్వర్ బొడ్డుపల్లి ఆనంద్, గుండె బిక్షపతి ఆధ్వర్యంలో పాత రామంతపూర్ లో ప్రచారం సాగింది. ముఖ్య అతిథులుగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి ప్రచారంలో పాల్గొని ప్రతి ఇంటికి తిరుగుతూ దేశంలో నరేంద్ర మోడీ చేసిన కార్యక్రమాల గురించి ఓటర్లకు చెప్పుతూ నరేంద్ర మోడీని, మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రామంతపూర్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, ముత్తినేని జగదీష్ , గడ్డం సాయి కిరణ్, వళ్ళపు జగన్ యాదవ్, మామిల్ల నంద కిషోర్ యాదవ్, వేముల వెంకట్ రెడ్డి, రాపోల్ మహేందర్,పడిగం నాగేష్, పెరిక బద్రీనాథ్, వంగాల సంతోష్ గుప్తా, బైగల్ల భరత్, రామంతపూర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగా గౌడ్, వీణ, అరుణ, స్వర్ణ షిండే,సుధారాణి, ప్రేమలత, శారద వారితో పాటు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఐ ఎలక్షన్ రెడ్డి

ఉప్పల్, మే 1 (నిఘా న్యూస్): ఉప్పల్ రామంతాపూర్ ప్రధాన రహదారి లో మండవ ఫౌండేషన్ సహకారంతో ఎన్ఎస్ఎల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ ఎలక్షన్ రెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎండా కాలంలో బాటసారులకు దాహర్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ముదురుతున్న ఎండల వల్ల ప్రజలకు దాహర్తి తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్, ఎన్ ఎస్ ఎల్ ఇన్ఫ్రా జనరల్ మేనేజర్ మధుబాబు, అడ్మిన్ మేనేజర్ రాధాకృష్ణ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాదేశ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణుని పాలెంలో వైసీపీ ప్రచారం

గోకవరం, మే 1 (నిఘా న్యూస్): గోకవరం మండలం,కృష్ణునిపాలెం గ్రామంలో ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా తోట నరసింహంను ఎంపీగా చలమలశెట్టి సునీల్ ని గెలిపించాలని మంచి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ని ఆశీర్వదించి మరో మారు ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి అందరూ సహకరించాలని కోరుతూ సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.వారితో కలిసి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న మాజీ గ్రామ వాలంటీర్లు, పార్టీ శ్రేణులు.

కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్

మాజీ ఎమ్మెల్యే పైలెట్ ను హెచ్చరించినఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, మే 1 (నిఘా న్యూస్): మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ రోహిత్ రెడ్డి అని హెచ్చరించారు. బషీరాబాద్ మండల కేంద్రంలో బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పట్లోళ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలోని అశ్విని కళాశాల ఆవరణలో యువజన కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి ఉన్నత పదవులు కల్పించడం జరుగుతుందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన రంజిత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సైనికుల్లా పని చేయాలని హితబోధ చేశారు. 200 లోపు యూనిట్ల విద్యుత్ వినియోగం చేసిన వారికి విద్యుత్ అధికారులు బిల్లులు చెల్లించాలని అడిగితే తన దృష్టికి తేవాలని, తాను వారికి సస్పెండ్ చేయిస్తానని సభాముఖంగా తెలిపారు. ఫోన్ టాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తో పాటు తనయుడు కేటీఆర్ సైతం జైలు పాలు

కాక తప్పదని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం మతంపై ఓట్లు అడుగుతుందని, బిజెపి పార్టీని ఎవరు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఓడిపోవడం ఖాయం అన్నారు. కావున ఓటుకు వృధా చేయకుండా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, మాజీ అధ్యక్షులు శంకరప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి, పర్వత్ పల్లి కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు గౌలి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

గంభీరావుపేట, మే 1 (నిఘా న్యూస్): మే డే వేడుకలను మండల వ్యాప్తంగా బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో భవన నిర్మాణ కార్మిక హమాలి సంఘాల అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలో మేడే వేడుకలకు న్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, మాజి జడ్పీటీసీ మల్లుగారి నర్సయ్య గౌడ్ లు హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ, మే డేకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, వేలాదిమంది కార్మికులు 1886 మే 1న చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పనిగంటలు తగ్గించాలని పని భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ అమెరికా పెట్టుబడిదారీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కువమంది కార్మికులు ఉన్నారని ఆయా రంగాల్లో పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కార్మికులకు సరిపడే విధంగా

జీతాలు ఇవ్వాలని ఎనిమిది గంటలే పని కల్పించాలని పని ప్రదేశాల్లో కార్మికులకు ప్రమాదాలు జరిగితే ప్రభుత్వ బాధ్యత వహించి తగిన న్యాయం చేసి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొండల్, బాలకిషన్, సిద్ధిరాములు, కావేటి సత్యం, మల్లయ్య ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన బిఆర్ ఎస్ కౌన్సిలర్

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, మే 1 (నిఘా న్యూస్): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో బుధవారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు బిఆర్ ఎస్ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి , సహకార సంఘం డైరెక్టర్ ఇటికల మహేందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు సత్తార్ పాటు 4వ వార్డులోని వివిధ కాలనీల నుండి సుమారు 300 మంది కాలనీ వాసులు కౌన్సిలర్ విద్యా విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుందని అందుకే పార్టీలోకి వలసలు పెరిగాయని అన్నారు. లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ప్రజలకు సుపరిపాలన అందజెద్దం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, కౌన్సిలర్లు సిద్దెంకి కృష్ణారెడ్డి, పసుల రాజెందర్,పండుగల

జయశ్రీ రాజు, శ్రీనివాస్ గౌడ్, అనుపమ సుప్రసేన రెడ్డి, హరిశంకర్ , సహకార సంఘం డైరెక్టర్ గంట శ్రీనివాస్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి, మరియాల రాజు, అయ్యప్ప రెడ్డి,గంట సుదర్శన్ రెడ్డి,మజ్జిగ లక్ష్మారెడ్డి, నర్సింగ్, సంతోష్ గౌడ్, మల్లెబోయిన రాజు, యంజాల సంజీవ,మల్కన్న, నాగరాజు,మల్లేష్,వివిధ కాలనీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

పవన్ సభను విజయవంతం చేయండి

దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మే 1 (నిఘా న్యూస్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు భారీగా తరలిరండని దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం శివాజీ పాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం సాయంత్రం పూర్ణ మార్కెట్ జంక్షన్ లోని దుర్గాలమ్మ గుడి వద్ద పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బహిరంగ సభ జరుగు తుందన్నారు. సభకు ప్రజలు, జనసైనికులు, వీర మహిళలు, బిజెపి, టిడిపి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టో అందరి ఆదరణ పొందుతుంది అన్నారు. అద్భుతమైన ఈ మేనిఫెస్టో చూసి జగన్ దిమ్మదిరిగి, మతి చెడి, అసాధ్యమైన హామీలు ఇస్తూ ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. మేధావులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు మార్చే మేనిఫెస్టోను ప్రజలంతా చదవాలన్నారు. జగన్ పోలవరం పూర్తి చేస్తాను, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ నిధులు ఇస్తామని, అసెంబ్లీ లో అబద్ధాలు ఆడుతూ,తొడ కొట్టడం, ప్రజలంతా గమనించారని, అందరికీ జగన్ సంగతి అర్థమైంది అన్నారు. అప్పులు ఊబిలో రాష్ట్రాన్ని ముంచేయడం

తప్ప జగన్ చేసింది ఏమీ లేదన్నారు. నియోజకవర్గంలో అడుగడుగునా జనసేనకు అపూర్వ ఆదరణ లభిస్తోంది అన్నారు. కుట్రలు చేసి కామన్ సింబల్ చేసేందుకు జరిగిన ప్రయత్నాన్ని అడ్డుకున్నామని, జనసేన పార్టీకి మాత్రమే గ్లాసు గుర్తు కేటాయించడం హర్షనీయమన్నారు. దక్షిణ మత్స్యకార నాయకులు చీకటి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, చంద్రబాబు ప్రతి వర్గాన్ని ఆకట్టుకునే విధంగా మేనిఫెస్టో రూపొందించారు అన్నారు. ఐదు ఏళ్లలో మంచి పరిపాలన అందించేందుకు దోహద పడుతుంది అన్నారు.మత్సకార నాయకుడు చీకటి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ కోసం మోడీని గెలిపించాలి

జిల్లా యువసేన అధ్యక్షులు పరుశురాం మాదిగ

మేడ్చల్, మే 1 (నిఘా న్యూస్): మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు మద్దతుగా మేడ్చల్ మున్సిపాలిటీ నాల్గవ వార్డు కిష్టాపూర్ లో బిజెపి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి జరగాలంటే అది కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రిని చేయాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న ఏ పార్టీ కూడా పట్టించుకోలేదని నరేంద్ర మోడీ తమకు స్పష్టమైన హామీ ఇచ్చారని తప్పకుండా ఎస్సీ వర్గీకరణ జరగాలంటే నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాలని బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరుశురాం, బాల నరసింహ భుజేందర్ ,బిజెపి నాయకులు దగ్గు రాజు, అర్జున్, మాధవరెడ్డి, రామచంద్ర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, విక్రమ్, అభిలాష్ రెడ్డి ప్రశాంత్ హనుమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీకెలో ఘనంగా మే డే వేడుకలు

కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పోతరాజు

కీసర, మే 1 (నిఘా న్యూస్): స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎస్ బి ఎన్ కె ఎస్) ఆధ్వర్యంలో బుధవారం మే డే సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ లో స్థానిక కార్మికులందరూ కలిసి మే డే జండాను ఎగురవేశారు. అనంతరం దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ పోతరాజు రాములు మాట్లాడుతూ భారత్‌దేశంలో కార్మికుల హక్కులు, సంక్షేమం, ఐక్యత కోసం సుదీర్ఘకాలం కృషిచేసిన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ అని చెప్పారు. అలాగే కార్మికుడు ప్రతి రోజూ ఎనిమిది గంటల పనిగంటలు మొదలుకొని, ప్రసూతి సెలవుల వరకు కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు ఆయన చూపిన చొరవ ఫలితాలను కార్మిక వర్గం నేటికీ పొందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సరిసిల్ల శంకర్, కాలనీ అధ్యక్షులు సిద్ధిగళ్ల రమేశ్, సెక్రటరీ పిండం సతీష్,ఊర్లెంగా స్వామి, జహంగీర్, వెంకటరమణ, శ్రీనివాస్,సారీం దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ పోతరాజు రాములు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కీసర పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య

కీసర, మే 1 (నిఘా న్యూస్): మేడ్చల్ జిల్లా కీసర మండలం పరిధిలో బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ని సమస్యాత్మకమైన ప్రాంతాలలో ఒకటైన బండ్లగూడ లోని రాజీవ్ గృహకల్ప లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం కీసర పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని కోరారు.

దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేత

రాజమండ్రి, మే 1 (నిఘా న్యూస్): సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో సమితి ఉపాధ్యక్షులు అక్షింతల రాజా త్రిచక్ర సైకిలును కొత్తపల్లి నాగేంద్రకు అక్షింతల రాజా అందజేశారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు మాట్లాడుతూ దీర్ఘకాలంగా సమితి నిర్వహిస్తున్న అనేక ధార్మిక సామాజిక కార్యక్రమాలకు లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా అక్షింతల రాజా సమితి నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ఒక పక్క భగవంతుని కార్యక్రమాలతో పాటు మరోపక్క కుల మతాల కతీతంగా మానవతా దృక్పథంతో కష్టాల్లో ఉన్న పేదవారికి యధాశక్తి సహాయాన్ని అందించడం అక్షింతల రాజా ప్రత్యేకతని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సత్యనారాయణ, పిల్లంగోరు పాపారావు, కొరిపిల్లి అప్పలస్వామి, నంగినీడి రాంబాబు,సూరపురెడ్డి రమణ,తోట త్రిమూర్తులు,చింతల మల్లేశ్వరరావు,కాంద్రేగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోకవరం సంతకు ఖాయంగా పూర్వవైవం

రోడ్ షోలో కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ భరోసా

గోకవరం, మే 1 (నిఘా న్యూస్): దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన గోకవరం సంత మార్కెట్ ను అద్వాన స్థితికి తీసుకొచ్చిన ఘనత వైసీపీకే దక్కుతుందని నెహ్రూ అన్నారు. బుధవారం గోకవరంలో కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ రోడ్ షో జోరుగా సాగింది. జగ్గంపేట శాసనసభకు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, అదేవిధంగా పార్లమెంటుకు తంగళ్ళ ఉదయ శ్రీనివాస్ కు గాజు గ్లాస్ కు ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారమైన గోకవరం సంత మార్కెట్ ను వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందని,కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పూర్తిగా ప్రభుత్వం బాధ్యత తీసుకొని చిరు వ్యాపారులపై భారం పడకుండా, ప్రజలకు అన్ని సౌకర్యాలతో మార్కెట్ కు పూర్వవైభవాన్ని తీసుకురావడం జరుగుతుందని నెహ్రూ అన్నారు. జగన్మోహన్ రెడ్డి పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశాడని నెహ్రూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

రాజేంద్రనగర్ లో ఖాలీ అవుతున్న కారు పార్టీ

రాజేంద్రనగర్, మే 1 (నిఘా న్యూస్): రాజేంద్రనగర్ నియోజకర్గం గండిపేట మండలం నార్సింగి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, కారు పార్టీకి జలక్ ఇచ్చి, సునీత గణేష్,శివారెడ్డి, ఉషారాణి,మాజీ జెడ్పిటిసి రేఖాదేవి, మహిళా అధ్యక్షురాలు హీన కరీం,లు గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేంద్ర ముదిరాజ్,ముంగి జైపాల్ రెడ్డి నేతృత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అలాగే రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పలుగు చెరువు మహేష్ తన అనుచరులతో కలిసి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

తూప్రాన్ లో మేడే దినోత్సవం

హాజరైన ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి

తూప్రాన్, మే 1 (నిఘా న్యూస్): కార్మికుల ఐక్యత పోరాట ఫలితమే మేడే అని ఐ ఎన్ టి యు సి మెదక్ జిల్లా అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు చిట్కుల మైపాల్ రెడ్డి అన్నారు. తూప్రాన్ టోల్గేట్ వద్ద టోల్గేల్ కార్మికుల ఆధ్వర్యంలో మేడే జెండాను వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనిచేసే కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ ఉంటుందని కార్మికుల కోసం పాటు పడుతుందని తెలిపారు. కార్మికులకు శ్రామికులకు సదాకాలము అందరికీ అండగా తాను ఉంటానని ఏ చిన్న సమస్య వచ్చినా తాను అండగా ఉండి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోల్గేట్ మేనేజర్ శరత్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ నరేందర్, శ్రీకాంత్, బద్రి, సాహిద్, పాషా, ప్రవీణ్, మహేష్, నర్సింలు, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గూడూరు లెనిన్

ప్రధాన కార్యదర్శిగాజి చెరిపెల్లి అశోక్

పాలకుర్తి, మే 1 (నిఘా న్యూస్): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత, ఉన్నత విద్యావంతుడు గూడూరు లెనిన్ ను మండలంలోని 25 మంది జర్నలిస్టులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన చెరిపెల్లి అశోక్,గౌరవ అధ్యక్షులుగా మాసంపెల్లి నాగయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గూడూరు లెనిన్ మాట్లాడుతూ జర్నలిస్టులను చిన్నా పెద్దా అనే తారతమ్య భేదం లేకుండా ప్రతి ఒక్కరిని సమభావం పాటిస్తూ జర్నలిస్టు ల సమస్యల సాధనకై కృషి చేస్తూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి కి పాటుపడతానని అన్నారు. తనను అధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యక్షులుగా బండిపెల్లి మధు, గాదెపాక కిరణ్, సహాయం కార్యదర్శిగా గజ్జి సంతోష్, కోశాధికారిగా కొత్తకొండ వాసు, కమిటీ సభ్యులుగా మారోజు భాస్కరా ఛారి, కమ్మగాని వెంకటేశ్వర్లు, తూటి పరశరాములు, కోతి సుధాకర్, వన్నాల ధనుంజయ, అబ్బోజు యాకస్వామి లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కమ్మగాని నాగన్న, గుమ్మడి రాజుల సాంబయ్య పాల్గొన్నారు.

నాచారం పారిశ్రామిక వాడలో మే డే వేడుకలు

నాచారం, మే 1 (నిఘా న్యూస్): పెట్టుబడిదారుల కుమ్ముకాస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న మతోన్మాద శక్తులను ఓడించాలని పిలుపు నివ్వడం జరిగింది. నాచారం ప్రాంతంలో మేడేను పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో 13 జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ జెండ కార్యక్రమాలకు వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొనడం జరిగింది. వాయిత్ ఇండియా కంపెనీ వద్ద మేడే కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు రాఘవరావు మాట్లాడుతూ 1886 సంవత్సరంలో అమెరికాలో ఉన్నటువంటి చికాగో నగరంలో హేగ్ మార్కెట్లో 8గంటల పని విధానం కోసం కార్మికులందరూ ర్యాలీ తీస్తున్న క్రమంలో యజమాన్యం తుపాకులు గురిపెట్టి కాల్చడం జరిగింది. ముగ్గురు కార్మికులు మరణించడం జరిగింది. వీరు మరణిస్తూ వారి చొక్కాలను రక్తంతో తడపడం జరిగింది. ఆ తడిపిన చొక్కాలే ఈరోజు ఎర్ర జెండాగా మనం ఎత్తుతున్న మేడే జెండాగా ఆ రోజు నుండి ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా కులాలు మతాలకు అతీతంగా మే డే వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ దశలో మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులకు ఎలాంటి హక్కులు ఉండవని కాంట్రాక్టు గా పెరుగుతుందని

అలాగే పర్మినెంట్ అనే ముచ్చటే ఉండదని వారు పేర్కొన్నారు. ఇప్పటికే అనేక పరిశ్రమల్లో 12 గంటల పని విధానం కాంట్రాక్ట్ వర్కర్లు చేస్తా ఉన్నారు. ఇది 24 గంటలు కూడా చేసే పరిస్థితి ఉంటుంది. బిజెపి ప్రభుత్వం కేవలం 176 రూపాయలు ప్రతి రోజు ఇస్తే సరిపోతుందని ఈ విధంగా కొత్తగా ఫ్లోర్ లెవెల్ జీవో తీసుకురావడం జరిగింది. ఇప్పటికే మన దగ్గర 500 పై చీలుకు కార్మికులకు జీతాలు ఇచ్చినప్పటికీ ఇది సరిపోవట్లేదు మనకు జీతాలు ఎక్కువగా కావాలి 26 వేల రూపాయలు కావాలని డిమాండ్ చేశారు. దీనికి కూడా ఒక ఫార్ములా ఉంది ఆక్రాయ్ ఫార్ములా ప్రకారం 26 వేల డిమాండ్ చేయడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులు బిజేపీ ప్రభుత్వం రాకుండా ప్రచారం చేయాలని, ప్రభుత్వం మళ్లీ వస్తే మాత్రం కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు. బిజేపీ ప్రభుత్వం అదానీ అంబానీలకు మాత్రమే దాసోహం అన్నట్టుగా కాపుగా ఈ ప్రభుత్వం వచ్చాక దాదాపు 20 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు పెట్టుబడి దారులకు అందజేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. కార్మికులకు ఎలాంటి అసంఘటిత రంగ కార్మికులకు ఇప్పటికీ సంక్షేమ బోర్డు ఉంది. ఈ సంక్షేమ సంస్థను తీసేసే పరిస్థితి మనం చూస్తా ఉన్నాం అట్లాగే డ్రైవర్లకు సంబంధించి హిట్ అయిందని కొత్తగా చట్టాన్ని తీసుకు రావడం జరిగింది. కే సత్యం గౌడ్, వై శేఖర్ రెడ్డి, అబ్దుల్లా, ప్రభాకర్, నారాయణ రెడ్డి, బాలరాజు, అజయ్, సునీల్, రామకృష్ణ, ఉజ్జల్, బాబు,సుధాకర్, నర్సింగరావు, భాస్కర్, ఉపేందర్, రాము, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమజీవులకుజి అండా ఎర్రజెండా: సిపిఎం

పాలకుర్తి, మే 1 (నిఘా న్యూస్): నిత్యం కష్టపడి పని చేసే శ్రమజీవులు అందరికీ ఎర్రజెండా అండ అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న. మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. పాలకుర్తి మండలంలో 138 పురస్కరించుకొని పాలకుర్తి బమ్మెర గూడూరు. ఈరవెన్ను. కోతుల బాధ. తిరుమలగిరి. దద్దెపల్లి,మంచుప్పుల, వల్మీడీతో పాటు వివిధ గ్రామాలలో సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా జండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికుల హక్కుల రక్షణకై మేడే పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా హరించి ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి. 12 గంటల పని దినాన్ని ప్రవేశపెట్టి యజమానులకు మేలు చేయా చూస్తా నారని పని భారం పని గంటల పెరుగుదల స్వదేశీ విదేశీ బడా కార్పోరేట్లకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కార్మిక చట్టాలను సవరించిందని కొన్ని చట్టాలను రద్దు చేసిందని. ఏ హక్కులు లేని స్వతంత్ర ఉద్యమ కాలంలోనే కార్మిక వర్గం తెల్లదొరలతో పోరాడి సాధించుకున్న సమిష్టి బేరసారాల హక్కును సమ్మెహక్కును ప్రాతినిధ్యపు హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో రద్దు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, ప్రజాసంఘాల నాయకులు ఎదునూరి మదర్, ముసుకు ఇంద్రారెడ్డి, తోటరాజు, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, పనికిరా భాస్కర్, నాయిని శ్రీను, చెరుపెల్లి కొమురయ్య, మామిడాల సోమయ్య,సిఐటియు నాయకులు

ఏనుగతల వెంకన్న, అంబటి సోమయ్య, గాదపాక కుమార్, కుక్కల సోమన్న, పరంజ్యోతి, వెన్న రాజ్ కుమార్, ఎడ్ల బిక్షపతి, చిక్కుడు మల్లయ్య, భాస్కర్, భారత్ దేవేందర్, మోకాటి సోమన్న, ఏ అంజయ్య, పి సైదులు, ఎండి మైబు, గోగుల సోమనర్సయ్య, పి.మహేష్, పి.ఐలయ్య, బిక్షం, జలగం అంజయ్య, బొక్క రవి, జలగం రవి, ముసుకు అరుణ, డి.పుష్ప, భాగ్య, కే.స్వరూప, అనుముల కుమార్, గాదే రాము, గీత, జి.రాములు, గాదరి ఇస్తరి, అనుముల మహేందర్, పెద్దాపురం, పెండ్లి భాస్కర్, సమ్మయ్య, డి.శ్రీను, పి ప్రభాకర్, జి.మైసయ్య, ఏ లక్ష్మి, జి.నర్సమ్మ, కుంట లక్ష్మి, ఎండి అజీమా తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా అఫ్రోజ్

వలిగొండ, మే 1 (నిఘా న్యూస్): వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అఫ్రోజ్ ను వలిగొండ పట్టణ అధ్యక్షునిగా నియమించడం జరిగినది. ఈ నియామకం ను బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేయడం జరిగింది. మహమ్మద్ అఫ్రోజ్ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి బిఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా క్రియాశీలక సభ్యునిగా వలిగొండ వలిగొండ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్తగా అందరికీ సుపరిచితుడైన వ్యక్తి. పార్టీకి ఎల్లవేళలా వెన్నుదన్నుగా ఉంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పార్టీ ని అభివృద్ధి పథంలో నడిపించిన చురుకైన నాయకుడు మహమ్మద్ అఫ్రోజ్. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం తన వంతు బాధ్యతగా కృషిచేసి అత్యధిక

మెజార్టీతో గెలుపడానికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని ఆయన అన్నారు. పట్టణ అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ పల్సం రమేష్, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, సీనియర్ నాయకులు ఐటిపాముల సత్యనారాయణ, కొండూరి వెంకటేష్ గౌడ్, పబ్బు స్వామి అయిటి పాముల ప్రభాకర్ పబ్బు వెంకటరమణ, బలుగూరి నరేష్ రెడ్డి, కళ్లెం మారయ్య, ఎదురుగట్ల రాములు, కొమురయ్య, రామచంద్రు, మండల యూత్ అధ్యక్షులు పల్సం రాజు పట్టణ యూత్ అధ్యక్షుడు మోతే సాంబ ఎడవల్లి శాంతి కుమార్ మండల, జిల్లా నాయకులు తదితర నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడుగా ఎన్నికైన మహమ్మద్ అఫ్రోజ్ కు శు భాకాంక్షలు తెలియజేసారు.

ఘనంగా నందరాజ్ గౌడ్ జయంతి వేడుకలు

హాజరైన మాజీ మంత్రి కృష్ణ యాదవ్

బాగ్ అంబర్ పేట్, మే 1 (నిఘా న్యూస్): ఐఎస్ఐ ఉగ్రవాదుల చేతిలో హత్యకు గురైన మాజీ కార్పొరేటర్ దివంగత నందరాజ్ గౌడ్ 65వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నందరాజ్ గౌడ్ కుమారుడు రోహిత్ నందరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బాగ్ అంబర్ పేట్ లో నిర్వహించిన జయంతి వేడుకలలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్ రావులు పాల్గొని నందరాజ్ గౌడ్ స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నందరాజ్ గౌడ్ చేసిన సేవలు, క్రమశిక్షణతో పార్టీకి పనిచేయ్యడం మనందరికీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన బీజేపీ అభివృద్ధికి చేసిన సేవలను వారు గుర్తుచేశారు. కర సేవలో ముందున్న వీర సైనికుడని కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో షాహిద్ నంద రాజ్ గౌడ్ కలలుగన్న భవ్య దివ్యమైన అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తి కావడంతో వారి ఆశయ సాధన పూర్తయిందని, దీనితో వారి ఆత్మ

శాంతిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు చుక్క జగన్, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ దత్తు ముదిరాజ్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు డాక్టర్ హరి చరణ్, కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, పల్లె వెంకట్ గౌడ్, డి రమేష్, పేడూరి కృష్ణ గౌడ్, రఘునందన్, శ్రీకాంత్, షరీఫ్, వెంకటేష్ గౌడ్, మధుసూదన్, వెంకటేష్ ముదిరాజ్, ఏవీఎస్ శ్రీనివాస్ ఎల్ శ్రీనివాస్, రామ్ రెడ్డి, మురళి, నరేందర్, స్వామి శివకుమార్, గుగ్గిల శీను, మని చంద్ గౌడ్, కౌశిక్ గౌడ్, క్రాంతి, కౌశిక్, గౌతమ్, కిరణ్ తదిరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితులకు అండగా ఉంటాను

స్వతంత్ర అభ్యర్థి మొడియం సూర్య చంద్ర రావు

పోలవరం, మే 1 (నిఘా న్యూస్): తనను గెలిపిస్తే పోలవరం నియోజక వర్గన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని పోలవరం నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థి తెల్లం సూర్య చంద్ర రావు అన్నారు బుధవారం పోలవరం మండలంలో పాత పోలవరం మెయిన్ బజార్,పట్టి సీమ, గూటాల, దేవర గొంది, ఇటికల కోట గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. తొలుత మండలంలో స్థానిక కడెమ్మ అమ్మ వారి గుడి వద్ద పూజ కార్యక్రమాలు చేసి ప్రచారం మొదలు పెట్టారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రోడ్ షో తో భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయం నేపథ్యం కలిగిన కుటుంబం తనదని , తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న తమకు నాలుగు దపాలుగా తెలుగుదేశం పార్టీ టిక్కెట్

దక్కలేదని అన్నారు.తన తాత ఎమ్మెల్యే, తండ్రి సర్పంచ్ గా , తమ కుటుంబమంత ప్రజా సేవకు అంకితం చేశారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు ఎక్కడ పరిష్కారం కాలేదని అన్నారు.పోలవరం ప్రాజెక్టు గత చంద్ర బాబు నాయుడు ప్రభుత్వంలో డెబ్బై మూడు శాతం పూర్తి చేశారని ఇప్పుడున్న ప్రభుత్వంలో పదిశాతం పనులు కూడా పూర్తికాలేదని అన్నారు.తనను గెలిపిస్తే నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తానని, నియోజకవర్గ అభివృద్ధి పనులు, యువత ఉపాధి కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతుగా గోల్నాక డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, పార్టీ అసెంబ్లీ ఇన్ ఛార్జ్ దాసోజు శ్రవణ్.

-గోల్నాక, మే 1 (నిఘా న్యూస్):

ఈటల సమక్షంలో బిజెపిలో చేరికలు

మేడ్చల్, మే 1 (నిఘా న్యూస్): మేడ్చల్ మండలం లోని సోమారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరారు. నాయకులు నందారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరారు. గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్, నాయకులు బాల్ రాజ్, ముత్యాలు, సుధాకర్, ఎస్ లింగం, కుమార్, లింగం, చెంద్రం, పెద్ద శ్రీనివాస్, ఎస్. నరసింహ, శంకరయ్య, అర్జున్, నరసింహ, గాలి శ్రీను చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శైలజ, నాయకులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్ లో బిఆర్ఎస్ నేతల ప్రచారం

తూప్రాన్, మే 1 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ నేతలు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్దాల హామీల రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని ప్రజలు కోరుతున్నారని మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారి, ఉద్యమ నాయకులు మన్నే శ్రీనివాస్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మన్నే నాగరాజు, వార్డు అధ్యక్షులు బాయికడి ఆంజనేయులు, మాజీ వార్డు మెంబెర్ మాలే సంతోష్, ఉప్పల నర్సింలు గుప్తా, మామిండ్ల అనిల్, బండెల నరేష్, యాసిన్, నాగరాజు యాదవ్, పసుల విజయ్, జయరాం, చెలిమల నరేష్ గణేష్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి దానంను గెలిపించాలి

అంబర్ పేట కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్.రోహిత్ రెడ్డి

బాగ్ అంబర్ పేట్, మే 1 (నిఘా న్యూస్): అంబర్ పేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి సికింద్రాబాద్ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డి సూచించారు. అంబర్ పేట నియోజకవర్గానికి సంబంధించిన పార్టీ ఎన్నికల ఇన్చార్జీలు నాగభూషణం, అఫ్సర్ యూసుప్ జాహి, వరలక్ష్మిలతో కలిసి రోహిన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రణాళికలు, ప్రచారం తదితర విషయాలపై పార్టీ ముఖ్య నాయకులతో ఆయన చర్చించారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్ల నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శులు లక్పతి యాదగిరిగౌడ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ డీసీసీ మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు పి. నారాయణస్వామి, దిడ్డి రాంబాబు, గరిగంటి రమేష్, పులిజగన్, డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ గౌడ్, బి.లక్ష్మణ్,రవి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటం అనిల్, నాయకులు రావుల సుధాకర్, ప్రభాకర్, చెంగలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృధి సాధ్యం

గంభీరావుపేట, మే 1 (నిఘా న్యూస్): బిజెపి పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని గంభీరావుపేట బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ సింగవరం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.బీజేపీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని, మళ్లీ మరొకసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి ని చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు, దేవాసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్, నాయకులు పత్తి స్వామి రాజ్ లక్సిం పురం రాజు అన్వార్ లతో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక కర్షకుల దినోత్సవం సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ అల్మాస్ గూడ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు.

-బాలాపూర్, మే 1 (నిఘా న్యూస్):

గురుకుల పాఠశాల పదవ 98 శాతం ఉత్తీర్ణత

చార్మినార్, మే 1 (నిఘా న్యూస్): క్యూక్యూఎస్ తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల బార్కాస్ బాయ్స్ 1 ఎస్ఈ పదవ తరగతి విద్యార్థులు (2023-24) వ సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణులయ్యారు. మొత్తము 48 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 9.2 మార్కులతో రాసవోలు వంశీ ప్రథమ స్థానం సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి విజయం సాధించిన విద్యార్థులకు, విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

పరశురాంపురంలో.. అచ్చన్నాయుడు ఇంటింటా ప్రచారం

టెక్కలి, మే 1 (నిఘా న్యూస్): టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండలం పరశురాంపురం పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతీ కుటుంబాన్ని రాష్ట్ర తెదేపా అధ్యక్షులు,టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు కలిసి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పాస్ పుస్తకాల మీద జగన్ ఫోటో వేసుకుని, ఇప్పుడు కొత్తగా ఒక జీ.ఓ. ఇచ్చారు.ఏంటంటే మన భూమి ఒరిజనల్ పత్రాలు వారి దగ్గర పెట్టుకుని, నఖిలీవి మనకి ఇస్తారంట, ఈ చర్య వలన రైతుల భూములకు భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మన భూములకు భద్రత కావాలంటే సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించమని కోరారు. వారితో పాటు మండల అధ్యక్షులు, పంచాయతీ ప్రధాన నాయకులు,తెలుగుయువత,తెలుగు మహిళ, ఐటిడిపి ప్రతినిధులు తెదేపా,జనసేన, బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అచ్చన్న ఎన్నికల ప్రచారంలో ప్రజలు తండోప తండాలుగా పాల్గొని తమ సంపూర్ణ మద్దతు టిడిపి పార్టీకే అని చెప్పడం గమనార్హం.

రామగుండంలో మేడే వేడుకలు

రామగుండం, మే 1 (నిఘా న్యూస్): ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణాలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మేడే పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈడీ (ఆర్ అండ్ టీ) కేదార్ రంజన్ పాండు పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఉత్పాదకతను పెంచాలని, వారి హక్కుల గురించి వారికి అవగాహన కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో కార్మికులు తమ ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఓ అండ్ ఎం)అలోక్ కుమార్ త్రిపాఠి, వివిధ విభాగాల జీఎంలు, హెచ్ఓడీలు, ఎన్బీసీ సభ్యుడు బాబర్ సలీం పాషా, యూనియన్, సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో 93 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ పాస్ కావటంతో విద్యార్థిని విద్యార్థులను సెయింట్ ఆగ్నెస్ పాఠశాల కంస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు.

-దోర్నకల్, మే 1 (నిఘా న్యూస్):

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం

పాలకుర్తి, మే 1 (నిఘా న్యూస్): పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిలుకమారి సోమనారాయణ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు అందించారు, అడగగానే సహకరించిన చిదురాల శ్రీనివాస్ టీచర్ (గడ్డం శ్రీను) ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు ట్రస్ట్ ప్రతినిధులు ఒర్రె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా నగేష్

దేవరుప్పుల, మే 1 (నిఘా న్యూస్): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం కడవెండి గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు గా కాశబోయిన నగేష్, ప్రధాన కార్యదర్శి గా భాషిపాక మహేష్, ఉపాధ్యక్షులుగా బాషిపాక యాదగిరి, కోశాధికారిగా మహ్మద్ యాకూబ్ పాషా, కార్యవర్గ సభ్యులుగా పడమటింటి బిక్షపతి, గువ్వల సోమయ్య, గండి యాదగిరి, తాళ్లపల్లి కొండయ్య, బెజగం సురేష్, బాషిపాక సోమయ్య, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కాశబోయిన నగేష్ మాట్లాడుతూ కార్మికులకు కావలసిన నిధులు వారికి రావలసిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దీనిపై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చిన ముందు నిలబడి ఆ సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన కార్మిక సోదరులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు

అరకులో మేడే వేడుకలు

అరకు వ్యాలీ, మే 1 (నిఘా న్యూస్): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వర్ధిల్లాలి అనే కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ వర్కర్స్, అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్స్ పాల్గొని అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో బుధవారం మేడే నిర్వహించారు. సిఐటియు నాయకులు నాయుడు గిరిజ సంఘ నాయకులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మే డే స్ఫూర్తితో అమరవీరుల త్యాగ ఫలాలు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కర్తవ్యాలు వివరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా మేడే వేడుకలు

భారీ ర్యాలీ నిర్వహించిన కార్మిక నాయకులు

ముస్తాబాద్, మే 1 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పోతుగల్,చీకోడ్, గూడూరు వివిధ గ్రామాలలో మే డే సందర్భంగా కార్మిక నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ముస్తాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం కార్మిక నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికులకు న్యాయమైన హక్కుల కొరకు కార్మిక లోకం ఐక్యతతో తమ హక్కులు సాధించుకోవడంలో కలసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడి,కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు విద్య,వైద్యం, ప్రమాద భీమా కల్పించి కార్మికుల కుటుంబాలకు చేయూత అందించాలని కార్మిక నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కార్మిక నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కు ఓటు వేసి ఆగం కావద్దు

మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

తాండూరు, మే 1 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు విని, గతంలో తాండూరు నియోజకవర్గం ప్రజలు మోసపోయారని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలు విని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆగం కావద్దని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాలాల మండల పరిధిలోని పలు గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, నిరుపేద ప్రజలకు ఆదుకుంటామని, సభలలో సమావేశాలలో పెద్దగా చెప్పడం తప్ప అమలు చేసింది ఏదీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం తప్ప ఆచరణలో అమలు చేసిన పాపాన పోలేరని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటుగా విమర్శించారు. గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇకముందు సంక్షేమ పథకాలు అందేటట్లు లేవని కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన కొండ విశ్వేశ్వర్ రెడ్డికి ఓటు వేసి ఓటును వృధా చేసుకోవడం తప్ప ఒరిగేది ఏమీ లేదని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి విస్మరించి ఓటు వేసిన, ఎన్నికల అనంతరం తాండూర్ నియోజకవర్గంలో ఆయన ఆచూకీ కనబడదని రంజిత్ రెడ్డి తీరును విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలతో కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరోసారి మోసపోవద్దని ప్రజలతో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గస్థాయి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల స్థాయి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవం

అబ్దుల్లాపూర్ మెట్, మే 1 (నిఘా న్యూస్): ప్రపంచ కార్మిక దినోత్సవం, మేడే సందర్భంగాసీఐటియు ఆధ్వర్యంలో పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించి మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం చెక్ పోస్ట్ వరకు ర్యాలీ,సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, కార్పొరేట్ సంస్థలు, అంబానీ ఆదానీలకు ప్రభుత్వ సంస్థలను అప్పజెప్పడం కోసం, పెద్ద కుట్ర చేస్తుందని కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్మికులకు ఎటువంటి హక్కు లేకుండా 12 గంటలు పనిచేసే విధానాన్ని తీసుకొచ్చారని కావున ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల్లోబిజెపిప్రభుత్వాన్నిఓడించాలని,బిజెపిప్రభుత్వంతిరిగి అధికారం లోకి వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేస్తానని, మతాన్ని కులాన్ని అడ్డుపెట్టుకొని దేశంలో మతకళాలు సృష్టించి దళితుల మీద, మైనార్టీల మీద, మహిళల మీద దాడులు పెరిగాయి అని ,అందువల్ల మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని ,అప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సోమయ్య కార్మికులు మైసయ్య నరసింహ లింగస్వామి రవి లక్ష్మమ్మ, పోచమ్మ, మాధవి కిష్టయ్య అనేక మంది కార్మికులు మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు.

బూత్ కమిటీ సభ్యులు కలిసి కట్టుగా పనిచేయాలి

లోకేశ్వరం, మే 1 (నిఘా న్యూస్): మండలంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బూత్ కమిటీ సభ్యులు కలిసి కట్టుగా పనిచేయాలని బి ఆర్ఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు బుధవారం బూత్ కమిటీ సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. బూత్ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలన్నారు. ముధోల్ నియోజకవర్గంలో గత ప దేళ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.ఆ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతిపక్ష పా ర్టీల ఎత్తుగడలకుపై ఎత్తు లు వేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు విజ యం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.కరెంట్, పెన్షన్, రైతుబంధు, ఆరు గ్యారంటీలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ మోసపూరిత గ్యారెంటీల పేరుతో ప్రజలని మోసం చేసిందని వంద రోజుల్లో ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరప శ్యామ్ సుందర్, సర్పంచులు భుజంగ్ రావు పటేల్ బీమ్ రావు పటేల్ ముత్తన్న,దిగంబర్ ఉత్తమ్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్,నాయకులు గడ్డం శ్రీనివాస్ రావు, పాల గంగాధర్,అనిల్ ప్రవీణ్ రావు, కడారి రాజు, సాయ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

బీఎస్పీ భువనగిరి అభ్యర్థి అయితరాజు అబ్బేందర్

భువనగిరి, మే 1 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి అయితరాజు అబ్బేందర్ భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న కార్మికులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తనను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ ను ఈదేశంలోనే అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,చిట్యాల ఐలమ్మ,దొడ్డి కొమరయ్య,బెల్లి లలిత స్ఫూర్తితో రాజకీయల్లోకి వచ్చానని,నిరుద్యోగ సమస్యలు కాలుష్యం కోరల్లో నియోజకవర్గం కొట్టు మీట్టుడుతుందని,అన్ని రంగాల్లో వెనకబాటుకు గత పాలకులు కారణం అయ్యారని,కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరోసారి అధికారం ఇస్తే రాజ్యాంగాన్ని మార్చి,మనువాదాన్ని అమలు చేస్తారని ప్రజలు ఆలోచించాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారంటీల పేరుతో అమలు చేయడంలో విఫలం అయ్యారని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలాలని డిమాండ్ చేశారు,ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అత్యుత్తమ పాలనను అందించారని, తెలంగాణాలో బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు, జిల్లా ఉపాధ్యక్షులు బాసాని మహేందర్,జిల్లా కోశాధికారి కొరబోయిన పాండు,ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి గంధమల్ల లింగస్వామి,భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు బర్రె నగేష్,జిల్లా మహిళా నాయకురాలు బాకారం లావణ్య,సోషల్ మీడియా కన్వీనర్ చుక్క సుమన్, పోచంపల్లి మండల అధ్యక్షులు మీసాల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

ఏడు లక్షల నగదు స్వాధీనం

దమ్మపేట, మే 1 (నిఘా న్యూస్): అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మందలపల్లి ఎస్ ఎస్ టి చెక్పోస్ట్ వద్ద ఫ్లయింగ్ స్క్వాట్ టీం తనిఖీల్లో సుమారు 7 ,33,500 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం హెడ్ పి. చంద్రశేఖర్ విలేకరులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండలంలోని పలు దుకాణాల్లో సిగరెట్లు బీడీలు నిర్వహించే ఓ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఇటువంటి ఆధారాలు లేకుండా తన వాహనంలో నగదును తీసుకువెళ్తుండగా తమ సిబ్బంది తనిఖీలలో దొరికినాయని సరైన ఆధారాలు తీసుకొని చూపించని యెడల ఆనగదును విడుదల చేస్తామని అప్పటివరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ నగదును అప్పజెప్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఫ్లైయింగ్ ట్యాగ్ సిబ్బంది కానిస్టేబుల్ హరిబాబు, వెంకట్, ఎస్ఎస్ కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో మే డే వేడుకలు

జీలుగుమిల్లి, మే 1 (నిఘా న్యూస్): కార్మికులు కర్షకులు రైతాంగ హక్కుల రక్షణకు సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు అన్నారు. బుధవారం మే డే సందర్భంగా మండలంలోని 12 పంచాయతీల్లో సిపిఎం, సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు మాట్లాడారు. గడచిన కాలంలో రైతాంగ పోరాటాలు కార్మిక వ్యవసాయ కార్మిక ఉద్యోగ పోరాటాలు ఉధృతంగా జరిగాయన్నారు. భవిష్యత్తులో కూడా పెట్టుబడిదారి సమాజంలో పాలక పార్టీ విధానాలతో రోజురోజుకు హక్కులపై దాడి జరుగుతుందన్నారు. హక్కుల రక్షణ కోసం మరింత సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు సిపిఎం మండల కార్యాలయం వద్ద కార్యదర్శి దుర్గారావు సిఐటియు జెండాని చిట్టిబాబు కొండలరావు రైతు సంఘం జెండాని సిరిబత్తుల సీతారామయ్య వ్యవసాయ కార్మిక సంఘం జెండాని రాజమండ్రి దానియేలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్ వి అప్పారావు కారం నాగ దుర్గ నల్ల భీమ శంకరం వారా వెంకటేశ్వరావు వాసా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ లో మేడే వేడుకలు

స్ఫూర్తి భావన నిర్మాణ కార్మిక సంఘం

జవహర్ నగర్, మే 1 (నిఘా న్యూస్): అంతర్జాతీయ కార్మికుల దినవోత్సవం రాజీవ్ గాంధీ నగర్,గబ్బిలాల పెట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యంలో జరిగింది.వీరు మాట్లాడుతూ మేడే కార్మికుల పోరాటాన్ని గుర్తుగా జరుపుకుంటామని అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తిని,అమరు లైన కార్మికుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలుపుతూ 16 గంటల పని నుండి 8 గంటల పని తగింపుకు కార్మికులపట్ల మానవతా వాదాన్ని గుర్తు చేస్తుందని అన్నారు.కార్మికుల కోసం మహిళల కోసం అంబేద్కర్ ఎన్నో హక్కుల్ని,చట్టాలను తీసుకొచ్చికార్మికులజీవితాల్లో వెలుగులు నింపారన్నారు. రాజ్యాంగంలో కార్మికుల కోసం ప్రత్యేక చట్టాన్ని పొందుపరిచారు. పెట్టుబడి వర్గాలు కార్మికుల శ్రమాన్ని దోచుకున్నారని,అలాంటి పరిస్థితుల్లో కార్మికులు ఒక్కటై పోరాట చేసి చిందించిన రక్తమే ఈ మేడే ఎర్ర జెండా అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమనికి రాజీవ్ గాంధీ నగర్ రాష్ట్ర కార్యదర్శి యస్.కుమార్,జిల్లాఅధ్యక్షులుయూ. కుమార్,అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు సోమయ్య,కోశాధికారి షేక్ బాబా,కార్యదర్శి ప్రభు,ప్రధాన కార్యదర్శి అంజయ్య,మహిళ కమిటీ అధ్యక్షులు విమల, అంజమ్మ,కిష్టమ్మ కమిటీ సభ్యులు కనకయ్య పాల్గొన్నారు.అదేవిధంగా గబ్బిలాలపెట గౌరవ అధ్యక్షులు రాజు కుమార్, కోశాధికారి మబ్బు అంజయ్య,కోశాధికారి మబ్బు సంజీవ,కార్యదర్శి ఎడరవెల్లి శ్రీ నివాస్ కమిటీ సభ్యులు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ సియు హ్యుమానిటీస్ డీన్ గా ఆచార్య జంధ్యాల

శేరిలింగంపల్లి, మే 1 (నిఘా న్యూస్): హెచ్ సి యు, మానవీయ శాస్త్రాల విభాగం నూతన డీన్ గా ఆచార్య జంధ్యాల ప్రభాకర్ రావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత మూడేళ్ల పాటు డీన్ గా ఆచార్య వి.కృష్ణ నుండి ఈ బాధ్యతలు తీసుకున్నారు. ఆచార్య వి కృష్ణ డీన్ గా తన మూడేళ్ల కాలంలో నూతన అధ్యాపకుల రిక్రూట్మెంట్ లోను, పదోన్నతులు కల్పించడంలోని చురుకైన పాత్రను నిర్వహించారని, మానవ శాస్త్రాల విభాగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా పాల్గొన్న వివిధ శాఖ అధ్యక్షులు, ఆచార్యులు ప్రశంసించారు. తన విధిని తాను నిర్వర్తించాననీ, తనకు సహకరించిన అందరికీ ఆచార్య వి.కృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల, తెలుగు, హిందీ, సంస్కృతం, ఫిలాసఫీ తదితర శాఖల అధ్యక్షులు ఆచార్య డి.మురళీ మనోహర్, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య సిహెచ్. అన్నపూర్ణ, ఆచార్య అంబా కులకర్ణి, ఆచార్య అరుళ్ మోజీ, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య లక్ష్మీ నారాయణ లెంకా, ఆచార్య పిల్లలమర్రి రాములు, ఆచార్య గోనానాయక్, ఆచార్య హైమవతి, డా.పి.విజయ్ కుమార్, సురేష్ కుమార్, భవానీ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేసవి శిబిరాలను ప్రారంభించిన జోనల్ కమిషనర్

ఉప్పల్, మే 1 (నిఘా న్యూస్): ఉప్పల్ మున్సిపల్ మైదానంలో బుధవారం జిహెచ్ఎంసి వేసవి శిక్షణ శిబిరాలను ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలలో క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అవసరమైన కోట్లను నియమించినట్లు వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరాలలో శిక్షణ పొందిన ఎందరో క్రీడలలో రాణించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కాప్రా కమిషనర్ ముకుంద రెడ్డి, ఈ ఈ నాగేందర్ తో పాటు జిహెచ్ఎంసి స్పోర్ట్స్ విభాగం అధికారులు సూపర్వైజర్లు కోచులు పాల్గొన్నారు.

రాజకీయ నేతల్లో పెరిగిన స్వార్థం

- ప్రజా సేవలు పక్కనపెట్టి వ్యాపారాలు చేసుకుంటున్న వైనం
- ఇంటింటి ప్రచారంలో ఉత్తర విశాఖ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మి నారాయణ
- ఉత్తర విశాఖలో జై భారత్ పార్టీకి విశేష స్పందన

విశాఖపట్నం, మే 1 (నిఘా న్యూస్): రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ కూడా రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టేసి, వారి స్వప్రయోజనాల కోసం పనిచేస్తున్నట్లే ఉందని జై భారత్ అధ్యక్షుడు ఉత్తర విశాఖ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ సిబిఐ జెడీ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అపార్ట్ మెంటులోని ప్రజలతో ముఖాముఖీ కలుస్తూ జై భారత్ ఎందుకు పోటీ చేస్తుందో వివరించారు. అక్కడి నుంచి అక్కయ్య పాలెంలోని పలు ప్రాంతాల అపార్టుమెంట్లలో ప్రజలను నేరుగా కలిశారు.

ఈనెల 7 వ తేదీన... జిల్లా బాస్కెట్ బాల్ జట్ల ఎంపికలు



కర్నూల్, మే 1 (నిఘా న్యూస్): ఈనెల 7వ తారీకు మంగళవారం సాయంత్రం 4గంటలకు స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలోని బాస్కెట్ బాల్ గ్రౌండ్ లో జిల్లా యూత్ బాల, బాలికల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ సంయుక్త కార్యదర్శి మురళీకృష్ణ తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు మే 21 నుండి 24 వరకు విజయవాడలో జరిగే ఆంధ్రప్రదేశ్ ఏడవ రాష్ట్రస్థాయి యూత్ బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 1-1-2008 తరువాత జన్మించి ఉండాలని ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్స్ తీసుకోని రావాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ నీ 7989173121లో సంప్రదిచాలని తెలిపారు.

కార్మికులను కార్పొరేట్లకు తాకట్టు పెట్టిన బిజెపి

బిజెపిని ఓడిస్తేనే కార్మికులకు న్యాయం జరుగుతుంది : కానుగంటి రాజు

హైదరాబాద్, మే 1 (నిఘా న్యూస్): కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని కాంగ్రెస్ నాయకుడు హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా వివిధ పారిశ్రామిక వాడలలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యతను గూర్చి వివరించారు. కార్మికుల అనైక్యత కారణంగా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ చట్టాలను మార్చి, కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా మార్చి వేసిందని రాజు ఆందోళన వ్యక్తపరిచారు. మోడీ ప్రభుత్వానికి కార్మికులు కర్షకులు అన్న కనీసం గౌరవం లేదని వారి సంక్షేమాన్ని ఆదాని అంబానీలకు తాకట్టు పెట్టిందని కానుగంటి రాజు ఆరోపించారు.

ఆర్థిక నేరగాళ్లకు అండగా నిలిచిన బిజెపి

- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 'మే డే'
- మేడే స్ఫూర్తితో కార్పోరేట్, మతతత్వ శక్తులపై పోరాడాలి

కొత్తగూడెం, మే 1(నిఘా న్యూస్): ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని కార్మికుల అడ్డాలు కాలనీల్లో సిపిఐ ఏఐటియుసి జెండాలు రెపరెపలాడాయి. మే డే ఔన్నత్యాన్ని చాటిచెపుతూ కార్మికులు, కర్షకులు ప్రదర్శనలు నిర్వహించారు. మేడే సందర్భంగా బుధవారం ఆటో కార్మికులు, భవన నిర్మాణ, హమాలీ కార్మికుల అడ్డాలు, పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్, ఆర్టీసి, కార్మిక వాడలు, బస్తీలు, కార్మిక క్షేత్రాలు, పార్టీ కార్యాలయాల్లో అరుణపతాకాన్ని ఎగురవేసి చికాగో అమర వీరులకు నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోస్టాఫీస్, ఎంజి రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పని విధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడిందని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు రవాణా, టెలికాం రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ము కాసిందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పదేళ్ళ దోపిడి మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా ప్రజాస్వామాన్ని రక్షించుకునే లక్ష్యంతో బిజెపిని గద్దె దింపేందుకు ఓటును ఆయుధంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు దుర్గరాశి వెంకటేశ్వర్లు, నలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, కె.రత్నకుమారి, కౌన్సిలర్లు నేరెళ్ళ సమైక్య, బోయిన విజయ్కుమార్, పి.సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

సంగీతం శిక్షణ తరగతులు ప్రారంభం

రాజమండ్రి, మే 1 (నిఘా న్యూస్): స్థానిక శ్రీ వాసవి కల్యాణ మండపంలో కర్ణాటక సంగీతం, కూచిపూడి నాట్యం శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాభారతికి వందనం అనే పేరుతో కర్ణాటక సంగీతం, కూచిపూడి నాట్యం శిక్షణా తరగతులను దాసరి ధర్మ రాజు అధ్యర్యంలో ఇటీవల కాలంలో ప్రారంభించినట్లు, సుమారు 350 మంది విద్యార్థులు ఈ తరగతులకు హాజరైతున్నట్లు, కర్ణాటక సంగీతం,కూచిపూడి నాట్యం శిక్షణా తరగతులు ప్రతి విద్యార్థి, విద్యార్థులు క్రమ శిక్షణతో గురువునందు భక్తి శ్రద్ధలతో నేర్చుకొని, సంస్కారాన్ని పుణికి పుచ్చుకోవాలని తెలిపారు. ఇప్పటికే విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సోసైటీ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలతో పాటు హిందూ ధర్మ పరిరక్షణకై పలు కార్యక్రమాలు కొన్ని నెలలుగా నిరంతరాయంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు,ప్రతి భారతీయ కళలను ప్రోత్సహించాలనే ఉద్దేశం తో నామమాత్రపు రుసుముతో ఈ శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈనాట్య ప్రదర్శనలు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న చిన్నారులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు చక్కని క్రమశిక్షణ కలిగి నేర్చుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలో మొట్ట మొదటి సారి గా శిక్షణ తరగతులకు మంచి స్పందన వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో గురువులు కోట దివాకర్, నెల్లిపూడి ధనలక్ష్మి, విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్,వల్లూరి జగన్నాధరావు, కొండ వెంకట ప్రియ రంజని, జనపరెడ్డి లక్ష్మి కుమారి, దేవి తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ అంతం కావాలంటే వ్యవస్థ మారాలి

మే డే జెండా ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ములుగు, మే 1 (నిఘా న్యూస్): ములుగు జిల్లా కేంద్రములో ఏఐటీయూసీ, గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం మేడే సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రమ లేకుండా మానవుడు లేడు. శ్రమ లేకుండా సంపద లేదు. శ్రమ లేకుండా మానవ జీవితమే లేదని అన్నారు. శ్రమైక జీవనసౌందర్యానికి సమానమన్నది లేనేలేదని, ఒక మనిషి శ్రమని మరో మనిషి దోచుకోవడం ప్రారంభమైన తర్వాత శ్రమతో సృష్టించబడిన సంపద పరాయికరణ చెంది ఎటువంటి శ్రమ చేయని కొద్ది మంది చేతుల్లో సంపద చేరడం మొదలైందని శ్రమ పరాయీకరణతో క్రమంగా మనిషి పరాయీకరణ చెందాడని అన్నారు.

సమాజంలో దోపిడీ అంతం కావాలంటే వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదు. దోపిడీ రహిత సమాజం కోసం ఎర్ర జెండాను ఎత్తిన అమర వీరులకు జోహార్లు అర్పించారు సీతక్క. మేడే కేవలం ఎనిమిది గంటల పని దినం కోసమే కాదని శ్రామికుల శ్రమ దోపిడీని అంతం చేయాలని, కార్మిక వర్గ రాజ్యం స్థాపించడం కోసం స్ఫూర్తిని ఇచ్చేది మే డే అని అందుకే ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి.

పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తెంచి ఐక్యంగా ఉద్యమించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మానవాళికి హక్కులను అందించిన మే డే

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు

రాజేంద్రనగర్, మే 1(నిఘా న్యూస్): కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శంషాబాద్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు అన్నపు ప్రభు,నాయకత్వంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతాలు హాజరయ్యారు. ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి అనంతరం కార్మికులతో మాట్లాడారు. మేడే స్ఫూర్తితో ప్రపంచంలో ఎన్నో దేశాలలో కార్మిక పోరాటాలు విజయవంతం అయ్యాయని సోషలిస్టు దేశాలు ఆవిర్భవించాయని ఆయన తెలిపారు. శ్రమ జీవి లేకపోతే సమాజం లేదని శ్రమ అనేది లేకపోతే ఉత్పత్తి లేదు ఉత్పత్తి లేకపోతే ప్రపంచమే లేదని అలాంటి ఉన్నతమైన పని చేస్తున్న శ్రమజీవిని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని ఆయన ఉద్ఘాటించారు. శ్రమ దోపిడీ లేని రాజ్యాన్ని నిర్మించాలని కలలుగంటున్న ఏఐటియుసి ఆ వైపున ప్రయాణం జరుగుతుందని, కార్మిక వర్గం చైతన్యంతో పెట్టుబడిదారు సమాజాన్ని అర్థం చేసుకొని కార్మిక పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి,సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఆరు యాదగిరి,ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు అన్నపూ ప్రభు, ఏఐటియుసి కార్యదర్శి రాజు కుమార్, భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

దాసి సుదర్శన్ కు ఘనంగా నివాళి

నాగార్జునసాగర్, మే 1 (నిఘా న్యూస్): కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ప్రముఖ చిత్రకారుడు కళాకారుడు సీనియర్ పాత్రికేయులు జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ సంస్కరణ సభ హిల్ కాలనీ లోని స్థానిక గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమూహ సెక్యులర్ రైట్స్ ఫోరం జిల్లా కన్వీనర్ ప్రభాకర్ హాజరైనారు. సమావేశంలో ముందుగా దాసి సుదర్శన్ సతీమణి స్వతంత్ర సుదర్శన్ అభిమానులు, శ్రేయోభిలాషులు సుదర్శన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిట్టంపల్లి సుదర్శన్ దాసి సినిమా జాతీయ అవార్డు పొందిన తర్వాత తన ఇంటి పేరు దాసి సుదర్శన్ గా మారిపోయింది అన్నారు. దాసి సుదర్శన్ ప్రముఖ ప్రజ్ఞాశాలి అని ఒక కళాకారుడుగా చిత్రకారుడుగా సాహితీవేత్తగా రచయితగా పాత్రికేయులుగా నాగార్జునసాగర్కు సేవలు అందించిన నిరాడంబర వ్యక్తి దాసి సుదర్శనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మట్టి మనిషి పాండురంగారావు, మాజీ ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, టీఎన్జీవో అధ్యక్షులు రాములు సంజీవయ్య రామ్మోహన్ రాజు, పున్నా కృష్ణమూర్తి, హరికృష్ణ, మున్నా, స్వతంత్ర, రాందాస్ శర్మ శ్యాం కుమార్ అప్పారావు హరికృష్ణ నామలింగయ్య, సత్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో దుడ్డెలు మృతి

కరీంనగర్ రూరల్, మే 1(నిఘా న్యూస్): కరీంనగర్ రూరల్ మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో పిచ్చి కుక్కలు హల్ చల్ చేస్తున్నాయి. గుంటూరు పల్లి గ్రామానికి చెందిన కుంభం నర్సయ్య కు చెందిన రెండు దుడ్డెలపై పిచ్చికుక్కలు దాడి చేసి చంపేశాయి. దుడ్డెలు చనిపోవడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరైనది. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని నర్సయ్య వేడుకుంటున్నారు.పిచ్చి కుక్కలు పలువురుపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయని అక్కడి ప్రజలు తెలిపారు. పిచ్చి కుక్కలను అరికట్టే విధంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

52 కిలోల లిక్విడ్ గంజాయి స్వాధీనం

మాడుగుల, మే 1 (నిఘా న్యూస్): చింతపల్లి మండలంలోని అన్నవరం సమీపంలోని బుధవారం 52 కిలోల లిక్విడ్ గంజాయి స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేసామని చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు.ఏ ఎస్ పి తెలిపిన వివరాలు జి.మాడుగులకు చెందిన వ్యక్తి యు. ప్రకాష్ నుంచి రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్న సుమారు 5.5 కోట్ల లిక్విడ్ గంజాయి తో పాటు లిక్విడ్ తయారు చేసే పరికరాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com